స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 55 | హైదరాబాద్ 27-2-63 బుధవారం | 4 పేజీలు 7 నయాపైసలు

గోళ్లమడుగు గ్రామం వతన్‌దారు ఔదార్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ తాలూకా గోళ్ళమడుగు గ్రామం వతన్‌దారు శ్రీ రామారావు తనకుగల 50 వేల విలువచేసే భూమిని జాతీయ రక్షణనిధికై సమర్పించేందుకుగాను తెలంగాణ వతన్‌దార్ల సంఘానికి అప్పగించారు. 25 ఎకరాల 18 గుంటల మెట్ట, 5 ఎకరాల 20 గుంటల మాగాణిగా ఉన్న యీభూమి అమ్మకంపై వచ్చేధనం రక్షణ నిధికి యివ్వబడుతుందని వతన్‌దార్ల సంఘ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మీ నరసింహారావు తెలిపారు.

ఇంజక్షన్ శిక్షణ కోర్సు

ఇంజక్షన్ శిక్షణ కోర్సు తక్కువ వ్యవధిలో సులభ శిక్షణ పొందండి. శాస్త్రీయమైన నూతన పద్ధతులతో సరళ పాఠం బోధించబడును. మార్చి నెల నుండి తరగతులు జరుపుచున్నాము.

పూర్తి వివరములకు 25 న. పై. పంపండి.

ఆయుర్వేద ఇంజక్షన్ శిక్షణ కేంద్రము కార్యనిర్వాహకుడు

డాక్టరు డి. హనుమంతరావు

1767 మహంబాశిస్ట్రీటు, సికింద్రాబాద్

(R-971)

లాభసాటి ప్రాతిపదికపై దేశంలో చమురు అన్వేషణ

కేంద్ర ఇంధనాలశాఖ ద్వారా 44 కోట్లు ఆదా

న్యూఢిల్లీ, ఫిబ్ర 26

విదేశీ కంపెనీలు దిగుమతి చేసుకొనే పెట్రోలియం వస్తువులపై ధరల తగ్గింపు ఫలితంగా 1963 నుండి కేంద్ర గనులు ఇంధనాల శాఖవారు 44 కోట్లు ఆదా చేయగలిగినట్లు నేడు ఆ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కేంద్ర ఇంధనాల శాఖకు చెందిన చమురు సహజ వాయువుల కమిషన్ ప్రతినిధి నేడు వెల్లడించిన ప్రకారము కమిషన్ కార్యకలాపాలన్నింటి కొరకూ మొత్తం జరిగిన వ్యయమంతా యీ విధంగా బడ్జెటునుండి ఖర్చు పెట్టకుండానే పరిపోయినట్లు తెలుస్తున్నది. ఇప్పటివరకూ కమిషన్ వారు 80 కోట్లుదాకా వెచ్చించారు.

అంకలేశ్వర్ నూనె గనుల నుండి పూర్తిగా నూనె ఉత్పత్తి సాధిస్తేనూ, ఇంకా పరిశీలనలోఉన్న నూనె ప్రదేశాలనుండి ఉత్పత్తి ప్రారంభమైతేనూ కోయలివద్దగల గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారానికి వలసిన నూనె సప్లయి కావడమే కాక దేశమంతటా చమురు సహజవాయువుల కమిషన్ దేపట్టిన కార్యక్రమానికి అయ్యేఖర్చు మొత్తం సమకూరగలదని కమిషన్ ప్రతినిధి తెలిపారు.

బరోడా వద్దగల కోయలి నూనె శుద్ధి కర్మాగారం 1965 మార్చిలో ఉత్పత్తి ప్రారంభిస్తుందట. రిగ్స్ తదితర పరికరాలు మన దేశంలోనే తయారుచేసి స్వయం సమృద్ధ స్థితి సాధించాలన్న కమిషన్ లక్ష్యం సమకూరితే 25 కోట్ల మేరకు విదేశీ ద్రవ్యం కూడా ఆదా కాగలదట.

శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

రేపటి నుండి మూడుదినాలపాటు కేంద్ర పౌరరక్షణ సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్‌లో పర్యటిస్తారు. రేపామె తేజ్‌పూర్ చేరి అక్కడొక ఎన్. సి. సి. విద్యాసంస్థకు హాజరవుతారు. ఆమె ఈపర్యటనలో దర్భాంగ్, పాలాంగ్, మధుపాలకు కూడా వెళ్ళి ఢిల్లీకి మార్చి 2 న తిరిగి వస్తారు.

శ్రీ ఎస్. వి. జగన్నాథం నామినేషన్ సక్రమంగాఉన్నట్లు ప్రకటన

హైదరాబాద్, ఫిబ్ర 26

రాష్ట్ర శాసన మండలిలో స్వతంత్ర మల్లిఖార్జున పట్నం రాజు ఖాళీ స్థానానికి నిమిత్తం జరుగవలసిఉన్న ఉపఎన్నికకు పోటీ చేసే ఒక అభ్యర్థి పత్రం - శాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. వి. జగన్నాథము అభ్యర్థిపత్రం - సక్రమంగా ఉన్నట్లు నిన్న రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించారు.

పొదుపు ఉద్యమంతో జీవిత భీమాకు ముడి

ఒక కొత్తపద్ధతి ప్రవేశపెట్టడం ప్రయోజనకరం కాగలదని శ్రీ పి. వి. సూచన

కరీంనగర్, ఫిబ్రవరి 26

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం క్రింద పెట్టుబడులు పెట్టేవారికి జీవిత భీమా లబ్ధాలు కూడా పొందే అవకాశం కల్పిస్తూ రెండు పథకాలను కలియగలిపే పద్ధతి అవసరమని రాష్ట్ర సహకార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సూచించారు

గత ఆదివారంనాడు యిక్కడికి సమీపానగలహుజూరాబాద్‌లో స్థానిక క్లబ్ వారు ఏర్పాటుచేసిన తాలూకా జీవిత భీమా నూతన వ్యాపార పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచుతూ శ్రీ నరసింహారావు పై సూచన కావించారు.

భీమా వ్యాపారం జాతీయం చేయబడినప్పటినుండి భీమా కార్పొరేషన్ సాధించిన ప్రగతివాయన అభినందించారు. జాతీయీకరింపబడినప్పటి నుండి విజయవంతమైన నిర్వహణకు నిదర్శనంగా జీవితభీమా కార్పొరేషన్ ఒక నిదర్శనమని శ్రీ నరసింహారావు అన్నారు.

భీమా పద్ధతిని ఇతర రంగాలకు కూడా విస్తరించవచ్చునని పంటలభీమా, మోటార్ వాహనాల భీమా వగైరా చర్యగా గైకొని అమలు పరిచి చూడవచ్చునని కూడా ఆయన సూచించారు.

కరీంనగర్ జిల్లాలో రక్షణ నిధి సమాఖ్య 18 లక్షలకు పైగా సమకూరినట్లు తెలుపుతూ శ్రీ పి. వి. యీ సమాఖ్య ఇంకా పాగుకు వస్తాయన్నారు.

హైదరాబాద్‌లోని ఎల్. ఐ. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ ఎస్. రామజీవిత భీమా వ్యాపారం విస్తరిస్తున్నదని మొత్తం కార్పొరేషన్ వాటాలో 4 శాతం గ్రామాల వారినుండే ఉంటున్నాయని తెలియజేశారు.

అత్యధిక వ్యాపారాన్ని సాధించిన భీమా ఏజంటు శ్రీ నరసింహారావుకు, శ్రీ పటాలచంద్రయ్యకు మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు యీ సమావేశంలో బంగారు పతకాలు బహూకరించారు- వారు ఆ పతకాలను జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు-

1959, 1960, 1961 సంవత్సరాల్లో అధిక వ్యాపారం సాధించినందుకు శ్రీయుతులు జగన్మోహనరెడ్డి, వీరారెడ్డి, చంద్రయ్యలకు వెండి కప్పులు బహూకరింపబడ్డాయి.

స్థానిక పబ్లిక్ క్లబ్ కార్యదర్శి శ్రీ జగన్నాథవాయుడు కూడా ప్రసంగించారు. శ్రీ వై శ్రీ వి వాసరావు ధన్యవాదాలర్పించారు.

విద్యుత్పరికరాల సప్లయికు ప్రాంక్లిన్ కంపెనీతో ఒప్పందం

లండన్, ఫిబ్రవరి 26

మనదేశపు రాష్ట్రంలోని అవసరాలకు కొత్తగా ప్రభుత్వరంగంలో ఏర్పాటవుతున్న థామాల్ ఫ్యాక్టరీకిగాను విద్యుత్పరికరాలను సప్లయి చేయడానికి 880 వేల స్టెర్లింగ్ విలువగల కాంట్రాక్టును భారత ప్రభుత్వం మహారాష్ట్రలోని ఫ్రాంక్లిన్ ఇంజనీరింగ్ కంపెనికి అందజేసినట్లు ఫ్రాంక్లిన్ పరికరాల్ కంపెనీ వేడొక ప్రకటనలో తెలిపింది.

ఈ కాంట్రాక్టు ప్రకారం సప్లయి కావలసిన విద్యుత్పరికరాలు బొంబాయి రాష్ట్రంలోని కాల్వార్, పర్లీల్లోఉన్న ఫ్రాంక్లిన్ పరికరాల్ ఫ్యాక్టరీల్లో తయారు కాగలవట.

శుక్రగ్రహంమీద 800 డిగ్రీల వేడిమి

కాగా జీవరాశి ఉండే అవకాశమే లేదని 'నాసా' ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 26

శుక్రగ్రహం ఉపరితలంమీది వేడిమి 800 డిగ్రీల ఫారన్‌హైట్ ఉన్నట్లు మారినర్ - 2 ఉపగ్రహం ద్వారా వెలువరించిన సమాచారాన్ని నేడు "నాసా" ప్రకటించింది.

మారినర్ ఉపగ్రహం శుక్రగ్రహానికి 21600 మైళ్ళదూరంగా ప్రయాణం చేసి ఈసమాచారం సేకరించింది. దీన్ని బట్టిచూస్తే శుక్రగ్రహంమీద ఎలాంటి జీవరాశికాని ఉండే అవకాశము లేదని తేలుతున్నట్లు నాసా ప్రకటిస్తున్నది.

తూర్పు పాకిస్థాన్ నుండి వందమంది నాగ విద్రోహులు తిరిగిరాక

షిల్లాంగ్, ఫిబ్రవరి 26

క్రిందటేడు మే నెలలో తూర్పు పాకిస్థాన్‌కు తప్పించుకు పారిపోయిన నాగా వేర్పాటువాదులు 200 మంది వాగా విద్రోహుల్లో నగం మందివరకూ తిరిగి భారతదేశానికి వచ్చినట్లు విశ్వసనీయంగా అక్కడ తెలియవస్తున్నది.

వీరు బర్మామీదుగా గత వారమే సరిహద్దులదాటి మణిపూర్ ప్రాంతములో ప్రవేశించారట. వీరిని అడ్డుకోడానికి బర్మా ప్రభుత్వం పంపిన సేనలు కొండ ప్రాంతాలు కావడంవల్ల వీరిని కలుసుకోలేకపోయాయి.

ఈబాగ విద్రోహులకు చెందినమరో జట్టు తిరిగి ఇండియాలో ప్రవేశించజాలక బర్మా సరిహద్దు ప్రాంతంలోని కొండ ప్రదేశాలకుచేరినట్లు కూడా ఒక వార్త తెలిసింది.

లిబియాకు మందుల విరాళం

న్యూఢిల్లీ, ఫిబ్ర 26

లిబియాలో ఇటీవల సంభవించిన భూకంపంవల్ల నష్టపడిన వారికి, గాయపడినవారికి సహాయార్థం భారత ప్రభుత్వము 10 వేల రూపాయల విలువగల మందుల్ని పంపింది.

ఐక్యరాజ్య సమితి నేతిబీరకాయట

చైనాకు స్థానంలేనందుకు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి భుటో గాదద్యం

కాంటన్, ఫిబ్ర 26

చైనా ప్రజారిపబ్లిక్‌కు స్థానము కల్పించబడనందుకు 650 మిలియన్‌ల చైనా ప్రజలకు ప్రాతినిధ్యము లేనందున నిజంగా ఐక్యరాజ్యసమితిలో ఐక్యతలోపించినట్లేనని పాకిస్థాన్ విదేశాంగమంత్రి జుల్ఫికరలీ భుటో నేడిక్కడ పేర్కొన్నారు.

పెకింగ్‌కు వెళ్ళుతూ నిన్న హాంగ్‌కాంగ్ వచ్చిన పాకిస్థాన్ విదేశాంగ మంత్రిజుల్ఫికరలీభుటో నేడు బిటిష్ సరిహద్దుదాటి చైనాకుచెందినఝుంచున్ చేరారు. అక్కడ ఆయన కోసం ఒక ప్రత్యేక రైలుసిద్ధంగాఉండగాఅందులో ఆయన కాంటన్ చేరుకున్నాడు. తిరిగి ఆతడు హాంగ్‌కాంగ్‌కు మార్చి 6న చేరుకుంటాడు.

చైనాతో సరిహద్దు ఒప్పందము పై సంతకాల నిమిత్తము పెకింగ్ వెళ్ళుతూ నేడిక్కడ ఆగిన పాక్ ప్రతినిధివర్గం గౌరవార్థము క్వాంగ్‌టుంగు రాష్ట్ర గవర్నర్ చెన్ యీ యీ రాత్రి ఒక విందుచేశాడు.

ఈవిందుసందర్భంగా మాట్లాడుతూ భుటో ఐక్యరాజ్యసమితిలో చైనా కూడా పాల్గొని ప్రపంచశాంతికి అన్ని దేశాలకన్న అధికంగా కృషిచేసే రోజు రాగలదని ఆశించాడు.

పాకిస్థాన్, చైనాలమధ్యగంపేహా శాంతియుత సంబంధాలు యిటీవలగా ముఖ్యంగా క్రిందటేడుబాగా బలపడ్డాయని భుటో అన్నాడు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదరాంతియుత సమాలోచనలద్వారా పరిష్కరింపబడాలనీ చైనాచైనా ఖరీకూడ యిదేనని పాకిస్థాన్ విశ్వసించిందికనుకనే చైనా-పాకిస్థాన్‌లు సన్నిహితం కాగలిగాయనిఆతడు పేర్కొన్నాడు.

పాక్ ప్రతినిధివర్గం నేడుక్వాంటన్‌లోని ఒకప్రాచీన ఇస్లామిక్ సమాధిని చూశారు. చైనా ఎగుమతి సరుకుల ప్రదర్శనను కూడా తిలకించారు.

ప్రాంతీయ భాషలపై సోషలిస్టుల ప్రేమ

పార్లమెంటులో తమవారి వాకౌటును సమర్థించుచూ శ్రీ రాజ్‌నారాయణసింగ్ తెలివిడి

భోపాల్, ఫిబ్ర 26

పార్లమెంటుఉభయసభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తుండగా సోషలిస్టు సభ్యులు జరిపిన వాకౌట్ ప్రవర్తన సమర్థనీయమేనంటూ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణసింగ్ నేడొక విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

సోషలిస్టులు సభ్యులు తమకుగల హక్కు మేరకు జరిపినవాకౌటుసమర్థనీయము, గౌరవనీయమూనని కూడా ఆయన భావించారు.

రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ఆంగ్లములో చదవడంద్వారా రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు ప్రస్తుత రాష్ట్రపతి తమ మాతృభాషలోనే ప్రసంగిస్తే బాగుండేదని శ్రీ రాజ్‌నారాయణ అన్నారు. రాజ్యాంగ ఉల్లంఘన జరిగినప్పుడు వాకౌట్ జరుగడం అసరిగత మేమీకాదని ఆయన ఉద్ఘోషపడ్డారు.

1965తర్వాతకూడా ఆంగ్లభాషను సహాయ భాషగా కొనసాగించేందుకు ఉద్దేశింపబడుతున్న బిల్లును తాము (సోషలిస్టు)లువ్యతిరేకిస్తామనిశ్రీరాజ్ నారాయణ తెలిపారు. ఇంగ్లీషు తక్షణము తొలగించాలని సోషలిస్టుపార్టీ కోరుతున్నది. అంటే హిందీ అమల్లోకి రావాలనిగాదు. ఇంగ్లీషు స్థానాన్ని ప్రాంతీయ భాషలు ఆక్రమించాలని తమ అభిప్రాయమైనట్లుసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్‌నారాయణ సింగు పేర్కొన్నారు.

ఋణాలకై మున్సిపాల్టీల అభ్యర్థనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 26

వ్యయాదాయ పద్దులవారికి గృహాలు నిర్మించే నిమిత్తం విశాఖపట్నం మున్సిపాల్టీవారు 32 వేల రూపాయల ఋణాన్ని రాష్ట్రప్రభుత్వంనుండి కోరారు.

మహబూబ్‌నగర్ మున్సిపాల్టీ వారు రు. 11040, ఇల్లెందు మున్సిపాల్టీ రు. 11200, విశాఖపట్నం 32 వేలు, పెద్దపల్లి మున్సిపాల్టీవారు రు. 06800లుకూడా ఋణాలు అడిగారు.

పాక్ జాతీయ అసెంబ్లీ పక్ష్యనిపై కాల్పులు

రావల్పిండి, ఫిబ్ర 26

ఖైబర్ ఏజన్సీనుండి పాకిస్థాన్ నేషనల్ అసెంబ్లీకి ఎన్నికయిన మాలిక్ వలీఖాన్‌కు ఖాకెల్ అనువాతడు పెషావర్‌లో ఈద్ ప్రార్థనల అనంతరము మసీదునుండి వస్తుండగా తుపాకిశాల్పులకు గురై తీవ్రంగా గాయపడ్డాడు.

ఆతనితెగలోని విభేదాలాధారంగా ఈ కాల్పులు జరిగినట్లుపోలీసులు అనుమానిస్తున్నారు.

మాలిక్ వలీఖాన్ పాకిస్థాన్ ప్రభుత్వాన్ని బలపరిచేవ్యక్తి-పెషావర్ సమీపాన అమెరికా డివిజన్ కేంద్రం ఉన్నట్లు ప్రకటించి యిటీవల పత్రికా ప్రముఖ్యము పొందాడు కూడా.

అస్సాంతో నేఫాను లీనీకరించ నక్కరలేదు

మద్రాసు గవర్నర్ శ్రీ మెథీ అభిప్రాయం

తేజ్‌పూర్, ఫిబ్ర 26

ప్రస్తుతం అస్సాంతో నేఫా ప్రాంతాన్ని లీనీకరించవలసిన అవసరమేమీ లేదనీ అయితే ఉభయ ప్రాంతాలకూ లాభకరంగాఏవోయేపాలాలు అవసరమున్నదని మద్రాసుగవర్నర్ శ్రీ విష్ణురాం మెథీ పేర్కొన్నారు.

నేఫాలో శ్రీవిష్ణురాం మెథీ తన పర్యటన పూర్తిగానుకొని యిక్కడికి వచ్చారు. ఆయన తన పర్యటనానుభవాల్ని వివరిస్తూ నేఫా ప్రజల్లో ధైర్యస్థయిర్యాలు ఉన్నత స్థాయిలో ఉన్నాయన్నారు. నేఫాభాషలో కృషిచేయగల సాంఘిక కార్యకర్తల అట్టు నేఫాకు వెళ్ళి అక్కడి ప్రజల్లో పని చేయాలని సూచించారు.

నేఫాలో హిందీతోపాటు అస్సామీస్ భాషనుఅధికారభాషగా ప్రవేశపెట్టాలనీ అయినా తుది నిర్ణయము అక్కడి ప్రజాభీష్టం ప్రకారమే అమలు కావాలనీ శ్రీవిష్ణురాం మెథీఅన్నారు.

నైఫా దురాక్రమణవల్ల నేఫా కొండజాతుల కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయనీ వాటిని అభివృద్ధి చేయాలనీ ఆయన సూచించారు.

కొన్ని ఎగుమతి సరుకులపై రవాణారేట్లు తగ్గింపు

నేడే రైల్వేల మంత్రి ప్రకటించనున్నట్లు తెలివిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

భారతదేశంనుండి ఎక్కువగా ఎగుమతుల్ని ప్రోత్సహించే నిమిత్తం కొన్నిరకాల ఎగుమతి సరుకులపై రవాణారేట్లు మినహాయింపును లేదా తగ్గింపును రైల్వేలమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ రేపు ప్రకటించనున్నట్లు తెలుస్తున్నది.

ఇటీవలి రైల్వే బడ్జెటులో చూపబడిన కొత్తరవాణా రేట్లనుండికొన్ని ఎగుమతిసరుకుల్ని మినహాయించవచ్చునని కూడా తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడు రైల్వేబడ్జెటు పరిశీలనకు సమావేశమయినప్పుడు పరిపాటి అయిపోయిన రైళ్ళ ఆలస్యాన్ని గురించి తీవ్రమైనవిమర్శ చెలరేగింది. రైళ్ళు ఆలస్యముగా నడవడాన్ని నిరోధించే చర్యలు తీసుకోవాలని కొందరు, దినదినం అధికమైపోతున్న రైల్వేలవ్యయముపై విచారణ జరిపించాలని మరికొందరూ అన్నారు.

కొన్నికీలక హేతువులుకారణంగా మణిపూర్, త్రిపురాల్ని రైలు మార్గముతో కలపాలని ఒక మణిపూర్ సభ్యుడు కోరాడు.

రైల్వేడిపార్టుమెంటల్ కాంటరింగును గురించికూడా విమర్శ జరిగింది.

ఈ విషయాల్నీ రైల్వేశాఖ పరిశీలనలో ఉన్న వేసవి మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ అన్నారు.

మంచుకాటుకు మందు

అరనిందాశమం మాతృశ్రీ నుండి శ్రీ నెహ్రూకు సప్లయి

న్యూఢిల్లీ, ఫిబ్ర 26

మంచుకాటుకు గురైన వారికి చికిత్సలోనం పనికివచ్చే వంద తీపర్ల మందులు, మరో వంద తీపర్ల ఉడుకులాం పుదుచ్చేరిలోని అరవిందాశ్రమపు మాతృశ్రీ మంచి ప్రధాని శ్రీ నెహ్రూకు నేడు అందాయి. ఈ మందులు, ఉడుకులాం పుదుచ్చేరి ఆశ్రమంలోనే తయారు చేయబడ్డాయట.

సాయుధ దళాల వారి సౌకర్యానికి వినియోగానికి యీ మందుల్ని తాను పంపుతున్నట్లు మాతృశ్రీ వ్రాశారు.

విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్మాణంలో సోవియట్ సహాయం

మాస్కో, ఫిబ్రవరి 26

బిహార్‌లోని ఫ్లాట్రాటులో ఏర్పరచదానికి 60 వేల కిలోవాట్ల శక్తిగల రెండవ స్టీమ్‌టర్బయిన్‌ను లెనిన్‌గ్రాడ్‌లోని టర్బయిన్ బిల్డర్లు నిర్మించారు.

ఫ్లాట్రాటులో ధర్మల్ ఎలక్ట్రిక్ స్టేషన్‌ను సోవియట్ స్పెషలిస్టులు నిర్మిస్తున్నారు- ఇచ్చట 4 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదనకేంద్రము నిర్మింపబడుతుంది-సోవియట్ సహాయముతో భారతదేశములో 18 లక్షల కిలోవాట్ల ఉత్పత్తి మేరకు విద్యుచ్ఛక్తి కేంద్రాలు నిర్మింపబడుతున్నాయి- ఇవి నైవెల్లి కోల్ మెటీరియల్ కాంప్లెక్స్‌లో ఏర్పరచబడుతుంది.

మాజీ కర్నల్ ఆంటోనిఆర్గోడ్ అరెస్టు

ప్యారిస్, ఫిబ్రవరి 26

బరోపా రహస్య సైనిక సంస్థ నాయకుల్లో ప్రధానుడయిన మాజీ కర్నల్ ఆంటోనీ ఆర్ గోడ్ యీవేళ అరెస్టు చేయబడ్డాడు.

తుపానిని ఒక కారులోకట్టి పడవేసి ఉండగా అరెస్టు చేశారు, కొందరు సహచరులెవరో నమ్మకద్రోహముచేసి యీతని అరెస్టుకు కారకులయ్యారని భావించబడుతున్నది.

సమైక్యతకు ఈద్ మిలన్ ప్రాముఖ్యం

రాష్ట్రగవర్నర్ శ్రీ నగేశ్ ప్రసంగం: నగరంలో వేలాది ముస్లింల సమాజ్

హైదరాబాద్, ఫిబ్ర 26

దేశం అవాంతర పరిస్థితిని ఎదుర్కొంటున్న యిటువంటి తరుణంలో జాతీయ సమగ్రత, సమైక్యతలను పరిపోషించగల ఈద్‌మిలాప్ సమావేశాలకు ప్రాముఖ్యం ఉందని రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేశ్ నేడు రంజాన్ ఈద్‌మిలాప్ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

యాఖుత్‌పురాలోని పంపీర్ బంగ్ దేవిడీలో యీ ఈద్‌మిలాప్ సమావేశం జరిగింది.

ఇటువంటి ఈద్ సమావేశాలు దేశ సాంస్కృతిక సంప్రదాయానికి నిదర్శనాలని గవర్నర్ ప్రస్తావించారు. సాయుధ దళాలు పరిహద్దుల్ని కాపాడి బహిశ్శత్రువులనుండి దేశాన్ని రక్షిస్తుంటారు. దేశంలోని ప్రజలు సాంస్కృతిక బంధాలను పన్నిహితపరచుకొని సమైక్యతను పోషించి మన సాయుధ దళాలకు బాసటగా నిలవాలని గవర్నర్ ఉద్బోధించారు

నవాబ్ మహమూద్ అలీఖాన్, ఎం. వి. రషీద్ (ఎం. ఎల్. సి.) మహమ్మద్ అహమద్ (కార్పొరేటర్)లు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

నేటి ఈద్ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా ప్రసంగించారు ధనికులైనా పేదలైనా, పెద్దలైనా చిన్నలైనా ఎలా క్రమశిక్షణ కలిగిఉండాలో రంజాన్ ప్రబోధిస్తుందన్నారు.

ఆర్యసమాజ నాయకుడు పండిత నరేంద్రజీకూడా ప్రసంగించారు.

నేడు నగరమంతా ఈద్ జరుపుకొన్న ముస్లింలతో కళకళలాడింది. నలుపురు కొత్త వస్త్రాలు ధరించి మసీదులకుపోయి ప్రార్థనలు జరిపారు. మీరాలంలోని ఈద్‌గా వద్ద పెద్ద ప్రార్థనా విద్యాసం జరిగింది. జామీ మసీదులో నిజాం నవాబు, తన కుటుంబంతోపాటుగావెళ్లి ప్రార్థనలు జరిపారు.

న్యూఢిల్లీలో

ఈద్‌మిలన్ సందర్భంగా నేడు పార్లమెంటు కాంగ్రెసువర్గాలు పరస్పరం ధన్యవాదాలు అందజేసుకున్నారు మిఠాయిలు, కారపు తినుబండారాలూ ఇచ్చిపుచ్చుకున్నారు.

ఇరిగేషన్ మంత్రి మొహిజ్‌మహ్మద్ ఇబ్రాహీం, రైల్వేల డిప్యూటీమంత్రి హసనవాజ్‌ఖాన్, పౌర విమానయాన శాఖ డిప్యూటీమంత్రి అహ్మద్ మొహియుద్దీన్‌లు విందులు చేశారు- తరువాత ఇబ్రాహీం ఇతరముస్లిం కాంగ్రెసు ఎంపీలు వెళ్ళి ప్రధానిని పుష్పమాలలతో అలంకరించారు. వైమానిక దళ కర్తవ్యాన దేశం దృఢంగా పెంపొందుతుందన్న ఆశాంక్షను వ్యక్తపరిచారు. ఈద్ వైశిష్ట్యాన్ని తెలుపుతూ శాంతి సందేశాన్ని ఎ.ఎం. కారిఖ్ చదివారు.

ఢిల్లీలోని జామామసీద్, ఈద్‌గా, దర్గాయే హజరత్ ఖాజాబాకీముద్దీన్ కేలియాల్లో ముస్లింలు ప్రార్థనలు సలిపారు జామామసీదువద్ద లక్షమంది దాకాకూడారు. ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్‌కూడా హాజరైనారు.

జమ్మూలో

జమ్ములో యీ ఉదయం కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ ఈద్ ప్రార్థనలు కావించారు- మతం, రాజకీయాలూ వేర్వేరు విషయాలనీ వాటిని కలియగలపరాదనీ బక్షీ యీపండుగనగా ఉపన్యసిస్తూ అన్నారు. ఆయనగృహానికి వెళ్ళి వేలాదిముస్లింలు ఈద్‌ముబారక్ తెలిపారు.

శ్రీ నగర్‌లోకూడా ముస్లింలు ప్రార్థనలు సలిపారు. వారికి హిందూ స్నేహితులుమిఠాయిలుఅందజేశారు.

సిమ్లాలో కాశ్మీరీ ముస్లింలు, హిందువులూకలసి ఈద్‌మిలన్ జరిపారు.

వారణాసిలో 40 వేలమంది ముస్లిములు ప్రార్థనలు చేశారు. సమాజ్ అనంతరం వారు పేదలకు పలు కానుకలు అన్నదానం చేశారు.

అలహాబాద్‌లో కూడా 40 వేలమంది ముస్లిములు నమాజ్ కావించారు. నగర కాంగ్రెసు అధ్యక్షుడు మౌలానా మహ్మద్ మియా ఫరూఖీ నమాజ్ నిర్వహించారు.

ఇండియా- నేపాల్ సరిహద్దులో 2 వేల యిబెటు కాందిశీకులు

గోరఖ్‌పూర్, ఫిబ్రవరి 26

నేపాల్ సరిహద్దు గుండా ఘోరఖ్‌పూర్ జిల్లాలోని సోనౌలి ఐస్తి జిల్లాలోని కాకార్వాలోవచ్చి చేరుకుంటున్న దాదాపు రెండువేల టిబెటు కాందిశీకుల దాదాపు మూడు జాలుగు రోజుల నుండి ఇండో- నేపాల్ సరిహద్దులో గల భారత సాయుధ పోలీసులు అగట్టుతున్నారు.

వాతవ్యాపైరవాలోడ్డుపై సోనౌలి చేరి భారతగ్రామం-నౌగర్ బుంబిని రోడ్డుపై కాకార్వో తుది గ్రామం-ఘోంఖ్‌పూర్ డి- ఐ- జి- ఇస్లామ్ అహ్మద్ పరిస్థితుల పరిశీలించడానికి మొన్న సోనౌలి వెళ్ళారు.

మరు అందంగా కనిపించాలంటే

ఫ్యాషన్స్

ఎలక్ట్రిక్ డ్రై-క్లీనర్స్

చెతేమ బట్టలను శుభ్రంచేయించుకొండి

హైదరాబాద్ | సికిందరాబాద్

లలో అన్నిచోట్ల బ్రాంచీలుగలవు

యు. పి. కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా వార్త

తనకేమి తెలియదని యు. పి. ముఖ్యమంత్రి ప్రకటన

లక్నో, ఫిబ్ర 26

యు. పి. కాంగ్రెస్ అధ్యక్షపదవికి అజిత్ ప్రసాద్ జైన్ రాజీనామాఇచ్చిన సంగతి తాము ఎరుగమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి సి. బి. గుప్తవేడు పత్రిక ప్రతినిధులకు తెలిపారు.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోకి పధ్నాలుగురు ప్రతిపక్ష సభ్యులను రాష్ట్రకాంగ్రెస్ కమిటీతో సంప్రదించకుండానే తీసుకున్నందుకు ఆక్షేపణగా శ్రీ జైన్ రాజీనామా ఇచ్చాడని పత్రికలలో వెలువడినవార్తను సి. బి. గుప్త దృష్టికితేగా పైవిధముగా వ్యాఖ్యానించారు. ఈరోజు సెంట్రల్ పార్లమెంటరీబోర్డు సమావేశమైనప్పుడు పధ్నాలుగురు ప్రతిపక్ష సభ్యులు యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో చేర్చుకొనుటకు అనుమతింపబడినారు.

సెంట్రల్ పార్లమెంటరీబోర్డు ఉన్న కాలాధికారసంస్థలని అదిఎట్టిదీర్ణయాన్ని అయినా తీసుకోవచ్చని చెప్పారు శ్రీ గుప్త.

బోటుమునిగి ఐదుగురి మృతి

అలెప్పి, ఫిబ్రవరి 26

నిన్న ఉదయము వెంకటాపురం దేవాలయములో ఒక మోటార్ బోటు తుఫానులో చిక్కుకొని ముగ్గురు స్త్రీలు ఇద్దరుపిల్లలు దుర్మరణము చెందారు. ఈ బోటులోగల మరోవ్యక్తి జాడ తెలియరాలేదు.

ఈ బోటునడిపే ఐదుగురిని కలుపుకొని మొత్తము 26మందిని మరొక బోటు కాపాడింది. ఈ బోటులో దానిని నడిపే అయిదుగురు కాక 27 గురు ప్రయాణికులున్నారట.

పోర్చుగీసు అంగోలా

స్వయం నిర్ణయాధికార సూత్రానికి అమెరికా మద్దతు

వాషింగ్టన్, ఫిబ్రవరి 26

పోర్చుగీస్ అంగోలాకు స్వయం నిర్ణయాధికారమును అమెరికన్లు అంగీకరించగలరని అయితే ఈ వలస విముక్తి ఉద్యమం బయటినుండి కాక ఆదేశములోనే ప్రారంభం కావాలని ఆఫ్రికా వ్యవహారాల యు. యస్. అసిస్టెంటు సెక్రెటరీ జి. మెక్నెస్ విలియమ్స్ తెలిపారు.

ప్రత్తిగింజలనూనె సోయా చిక్కుళ్ళు

కొత్త ఉపయోగాలపై పరిశోధనలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 26

ప్రత్తి గింజల నూనె మరియు యు.ఎస్- సోయా చిక్కుడు గింజల కొత్త ఉపయోగాన్నిగూర్చి పరిశోధనల జరుపుటకు ఇండియా మరియు జపాన్ సైంటిస్టులకు యునైటెడ్ స్టేట్సు వ్యవసాయశాఖ రెండుకాంట్రాక్టుల ప్రకటించింది-

98246డాలర్ల విలువగల ఏడేండ్ల కాంట్రాక్టుపూనాలోని నేషనల్ కెమికల్ లేబొరేటరీకి ఇవ్వబడింది-ఇచ్చట సైంటిస్టులు ప్రత్తిగింజల నూనె గూర్చి పరిశోధనల జరుపుతారు-

టోకియోలో నివుఅసోసియేషన్‌కు 9972 డాలర్ల విలువగల రెండేళ్ల కాంట్రాక్టు సోయాబీన్‌పై పరిశోధన జరుపుటకు యివ్వబడింది.

వనితా మహావిద్యాలయ వార్షికోత్సవము

(స్వ. వి.)

హైదరాబాద్, ఫిబ్ర 26

నిన్నసాయంత్రము 6 గంటలకు శ్రీమతి రాజకుమారి శ్రీవరాహగిరి అధ్యక్షతన, హైదరాబాద్‌లోని అఖిలభారత వర్తిదర్శనాల ఆవరణలో నడుపబడుతున్న వనితామహావిద్యాలయ (కళాశాల) వార్షికోత్సవము జరిగింది. ప్రిన్సిపాలుగారు వార్షిక నివేదికను వినిపించారు. ఈసంస్థ మూడు దశాబ్దములు క్రింద డాక్టర్ శ్రీదేవి గారిచే ప్రారంభించబడినట్లును, 1931 సంవత్సరములో ఒక కమిటీకి ఒప్పజెప్పబడినట్లును, దానికి అధ్యక్షులుగా ఇదివరకు డాక్టర్ చెన్నారెడ్డి;ఇప్పుడు గోపాల్ రావు ఎక్బోటేగారుగా ఉన్నట్లును తెలియుచున్నది. విద్యార్థినుల సంఖ్య సుమారు 100. ఈసంస్థ ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అనుబంధించబడ్డ గత సంవత్సరము వివిధ శాఖలలో విజయవంతంగా ఉత్తీర్ణులైన విద్యార్థినులకు అధ్యక్షులు బహుమతులు పంచిపెట్టారు. కాలేజీ యూనియన్ కార్యదర్శి తాము జరిపిన విజ్ఞాన పర్యటనలు, ఆటలపోటీలు మున్నగునానిని వివరముగా తెలిపారు- అధ్యక్షులు ఈ కాలేజీ చేయుచున్న పనిని ప్రశంసించారు- వినోదకార్యక్రమములతో సభముగిసెను-

కుళశ్శుక్ సం॥ ఫాల్గుణ శు॥ చవితి రా 7-9 రేవతి వ 2-17 వర్జ్యం లేదు (శాలివాహన శకము: 8-12-1884) 27-2-1968 బుధ వారము

> "విపుం డేమిట దేవత్వ
> విభవ మొందు నేమి
> కతమున సాధుత్వ
> మెసక మెసఁగు నతని
> కెద్దియ సాధుత్వ మావ
> హించు మాను షుం
> డగు నెద్దాన మహిత
> మూర్తి."
>
> — భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

27 ఫిబ్రవరి 1968

బుధ వారము

శాసన సభలో అసంతృప్తి

—(o)—

రాష్ట్ర శాసనసభ యందు బడ్జెటు మీద జరుగుచున్న చర్చల ధోరణి గమనార్హముగానున్నది. రాష్ట్రములోని పరిశ్రమలను గురించి, రాష్ట్ర పారిశ్రామికీకరణమును గూర్చి వివిధపక్షాల సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలుప్రత్యేకమైన ప్రాధాన్యతను కలిగియున్నవి. అధికార పక్షమైన కాంగ్రెసు పార్టీ సభ్యులతో సహా ప్రతిపక్షాల సభ్యులందరు పరిశ్రమల విషయమునమన వెనుకబాటును, నిస్సహాయ స్థితిని తీవ్రముగా విమర్శించినారు. పరిశ్రమల రంగమున మనరాష్ట్రము తగినంత అభివృద్ధిని సాధించలేకపోయినందుకు కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు గాఢమైన అసంతృప్తిని ప్రకటించినారు. సభ్యులుచేసిన విమర్శలకు, వారు ప్రకటించిన అసంతృప్తికి కారణాలు లేకపోలేదు. ఒక విధముగా మనపారిశ్రామిక పరిస్థితివిగూర్చి వివిధ పక్షాల సభ్యులు చేసిన విమర్శలు సకారణమైనవనియే చెప్పవచ్చును. మన రాష్ట్రానికి తగినన్ని పరిశ్రమలు లభించక పోవడానికి, పారిశ్రామిక ప్రగతిలో మంద కొడితనానికి చాలవరకు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే కావచ్చును. కాని ప్రస్తుత శాసనసభ సమావేశములో బడ్జెటు చర్చయందు సభ్యులు అభిప్రాయ పడినట్లు యీ విషయములో కొంత బాధ్యతను మన రాష్ట్ర ప్రభుత్వముగూడ వహించక తప్పదు.

మన రాష్ట్రములో దుక్కఇనుము కర్మాగారాన్ని నెలకొల్పుటకు ఒక ప్రయివేటు పారిశ్రామికునికి కేంద్ర ప్రభుత్వపు ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ కొన్నాళ్ళ క్రిందట అవసరమైన లైసెన్సును మంజూరుచేసినదట. కాని మన రాష్ట్ర ప్రభుత్వము యీ దుక్క ఇనుము కర్మాగారానికి కావలసిన విద్యుచ్ఛక్తిని యివ్వడానికి యిప్పటి వరకు యెట్టి హామీని యివ్వలేదని, అందువలన కర్మాగార నిర్మాణములో ఆలస్యముజరుగుచున్నదని రెండురోజుల క్రిందట పార్లమెంటులో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానముగ తెలుపబడినది. ఇంతకుముందు ఢిల్లీలోని కొందరు పారిశ్రామిక వేత్తలు మన రాష్ట్రములో పరిశ్రమలకు అవసరమైన విద్యుచ్ఛక్తి, నీరు తదితర సౌకర్యాలు లభ్యము కావని, అందుచేత పరిశ్రమలను స్థాపించలేమని అన్నారట. బడ్జెటు చర్చలో చాలమంది సభ్యులు మన రాష్ట్ర విద్యుచ్ఛక్తి శక్తినిగురించిగూడ విమర్శలు చేసి అసంతృప్తిని వెల్లడించినారు.

లేని భారీపరిశ్రమలు లేనే లేవు; కనీసము ఉన్న రెండు మూడు పరిశ్రమలనైనా మనము లాభసాటిగా నడుపుకొన లేకపోవుచున్నాము. వెనుకటి హైదరాబాదు రాష్ట్రములోని పెద్దల 'ఘనకార్యము' ఫలితముగా మనకున్న రెండు మూడు పెద్ద పరిశ్రమలు ప్రయివేటు రంగానికి దత్తమైపోయినవి. ఇప్పుడు మిగిలియున్న పరిశ్రమలను మనము గరిష్ఠ ప్రయోజనాల కొరకు ఉపయోగించుకొనుట లేదు. సింగరేణి బొగ్గుగనులనుండి యెంత బొగ్గును ఉత్పత్తి చేయగలుగుటకు అవకాశమున్నదో అంతబొగ్గును ఉత్పత్తి చేయుటలేదు; తత్ఫలితముగా నష్టాలు యెదుగుచున్నవి. రాజమండ్రిలోని పేపరు మిల్లులో గూడ నష్టాలు వచ్చినాయట. మొత్తముమీద మన పరిశ్రమలరంగము నిరాశాజనకముగ కనబడుచున్నది. ఇది మిక్కిలి విచారకరమైన విషయము. పారిశ్రామికముగా మనము తగినంత అభివృద్ధిని సాధించలేనంతవరకు మన వ్యవసాయరంగము సైతము సత్ఫలితాలను యివ్వలేదు. ఇప్పటికే ధాన్యాల ధరలు పడిపోవుట వలన సామాన్యరైతుల పరిస్థితి క్లిష్టముగానున్నది. పరిస్థితులు మనచేయి జారిపోకముందే తగిన చర్యలను తీసుకొనుట మంచిది. బాధ్యత అంతయు కేంద్రానిదే మనము చేసేదియేమియును లేదు అనుధోరణిలో ఆలోచించకుండా మనరాష్ట్ర పారిశ్రామిక ప్రగతికొరకు ఒక పథకము ప్రకారము నిర్దిష్టముగ కృషి జరుపవలసిన ఆవశ్యకత యెంతైనా కలదు.

సముద్ర గర్భంలో చేపలవేట

నాలుగు వందల మంది సరుగులతో ఫ్యాక్టరీ ఓడ

కీర్, ఫిబ్రవరి 26

కేర్ నగరంలో ఉన్న హవాకార్టు నౌకా పరిశ్రమ సంస్థ ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. రేయింబవళ్లు పనిజరుగుతూనే ఉంటుంది, పెయింటర్లు. రంగులువేస్తుంటే, ఇంజనీర్లు విడిభాగాల్ని కూర్చి సర్దుతూ "ప్లాడిఫాస్టర్"అనువింత నౌకను రూపొందిస్తున్నారు. గత యుద్ధం తర్వాత నౌకా నిర్మాణ శిల్పంరూపొందించడంలో హవార్డు సంస్థ ప్రపంచ ఖ్యాతిని గడించింది. యుద్ధానంతరం నిర్మించిన వాటిలో తిమింగలం వేటకు పనికివచ్చే ఫ్యాక్టరీ ఓడ చెప్పుకోతగ్గది. కొత్తగా నిర్మాణం పూర్తిగాలోకున్న వ్లాడివాస్టర్ అన్నిటిని మించి ఉంటుంది. వ్లాడివాస్టర్ పదిహేడు వేల టన్నులు. రష్యా ప్రభుత్వం అర్డరిచ్చి చేయించుకుంటుంది. పంతొమ్మిదివందల అరవై రెండులో ప్రచండ మారుతం వచ్చినప్పుడు ఇద్దరు కార్మికులు చనిపోగా నష్టం అపరిమితంగా వచ్చింది. ఇప్పుడు ఈ వింత నౌకకు తుది మెరుగులు దిద్దుతున్నారు.

వ్లాడివాస్టర్ నిర్మాణంతో ప్రపంచపు చేపల వేటలో ఒక కొత్తఘట్టం ప్రారంభంకాబోతున్నదివాడివాస్టర్ చేపల ఫ్యాక్టరీ ఓడ. తిమింగలాలు దొరికే కాలంలో తిమింగలపుఫ్యాక్టరీ ఓడగా వ్లాడివాస్టర్ ఉపయోగపడుతుంది. మిగతా కాలంలో కొద్ది మార్పులు కూర్పులు చేస్తే ఇతరచిన్న చిన్న చేప నౌకలకు మాతృనౌకగా ఉపయోగపడుతుంది. తిమింగలపు ఓడల విషయంలో పెద్ద ఇబ్బంది ఏమిటంటే తక్కువ వ్యవధిలో అధిక భర్తులు రాబట్టుకోవాలి. వాడివ్లాడివాస్టర్‌కు రూపొందించేటప్పుడు ఈవిషయం గుర్తించుకొని నిర్మించ బడ్డది. అలాలంలో తిమింగలపు ఫ్యాక్టరీ ఓడ పదో సంపాదిస్తునే ఉంటుంది.

తిమింగలపు కాలం ముగియగనే వాడివాస్టర్ ఉపయోగించిమామూలు చేపలను శుభ్రపరచడానికి డబ్బాలలో కెక్కించడానికినదుపాయాలున్నాయి. విన్న యంత్ర పరికరాలు చూడ్డానికి గాభరాగా ఉంటుంది. కొన్ని వేల టన్నులు చేపలను శుభ్రపరచి చేపపిండి. చేప నూనె తయారుచేయడానికి వీలు కల్పించబడ్డది.

నౌకా గర్భంలో భారీ శీతలీకరణ సాధనాలు, జలాశయాలు, పట్టుపడిన చేపల్ని నిల్వచేయడానికి, నిర్మింపబడ్డాయి. మూడువందల అడుగుల పొడవున ఉండే తిరుగుడు పట్టాలమీద చేపలు ఉంచబడియంత్రాల్లోకి గొంపోబడతాయి క్రీడారంగ స్థలం కూడా ఉంది. హెలికాప్టర్లు దిగడానికి ఏర్పాటున్నాయి. "వ్లాడివాస్టర్"లోఉన్న గళ్ళాలో హెలికాప్టర్లు ఉంచుతారు.

(యు.పి.యస్.)

దేశప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చైనాదాడి ప్రమాదం కలదని గుజరాత్ గవర్నర్ హెచ్చరిక

అహ్మదాబాద్, ఫిబ్రవరి 26

చైనా ఏకపక్షముగానే యుద్ధ విరమణ జరిపింది. తిరిగి అది ఏకక్షణంలో చైనా యుద్ధాన్ని ప్రారంభించే అవకాశము ఉన్నది, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుజరాత్ విధాన సభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నర్ మెహదీనవాజ్‌జంగ్ హెచ్చరించారు.

దేశరక్షణ విషయంలో తమ ప్రభుత్వము పెక్కు చర్యల తీసుకున్నదని గుజరాత్ గవర్నర్ తెలిపారు. పరిపాలనలో పొదుపును ప్రవేశ పెట్టిందని అవసరవస్తువుల ధరలు పెరగకుండా చూస్తున్నదని యువకులు సాయుధ దళాలలో చేరేలా ప్రోత్సహిస్తున్నదని మెహదీనవాజ్‌జంగ్ తమ ప్రసంగములో సూచించారు.

సాయుధ దళాల కుటుంబాలకు వ్యవసాయానికై ప్రభుత్వము బంజరు భూముల ఇవ్వగలదని గృహనివసతికై స్థలాల ఇవ్వడములోగూడా సాయుధ దళాల కుటుంబాలకు ఇట్టిసౌకర్యాలే చూపబడుతాయనిగవర్నర్ తెలిపారు.

రక్షణ కృషికై గుజరాత్ ప్రజలు తోడ్పడుతున్నందుకు ఎక్కువ ఉత్సాహాన్ని ప్రదర్శించినందుకు అభినందనల తెలిపారు. వ్యవసాయోత్పత్తిని 31 శాతము హెచ్చించడానికి నిర్ణయించబడింది. గ్రామీణ ప్రాంతాలలో మనిషికి ఒక రూపాయి చొప్పున రక్షణ నిధి వసూలు చేయబడింది. గ్రామరక్షా దళాలలో పడున్నర లక్షలమందిని చేర్చుకున్నారు. కనీసము 50 శాతము గ్రామాలలో కార్మిక బ్యాంకులు ఏర్పరచబడినవి. గుజరాత్ ముఖ్యమంత్రిచే రక్షణనిధికి 2.25 కోట్ల రూపాయలు 1.75 లక్షల గ్రాముల బంగారం 35.6 వేల గ్రాముల వెండి సేకరింపబడింది.

రాజస్థాన్‌లో ప్రభుత్వోద్యోగుల రిటైర్ మెంట్ వయస్సు

జైపూర్, ఫిబ్ర 26

రాష్ట్రప్రభుత్వంప్రభుత్వోద్యోగుల రిటైర్ మెంట్ వయస్సును 55 నుండి 58 సంవత్సరాలకు పెంచిందని రాజస్థాన్ గవర్నర్ సంపూర్ణానంద్ రాష్ట్ర శాసనసభలోదీనిన తమప్రసంగములో తెలిపారు.

పోర్చుగీసు తూర్పు ఆఫ్రికా

వెయ్యిమంది భారతీయుల స్వదేశ ప్రయాణం

నైరోబి, ఫిబ్ర 26

పోర్చుగీసు తూర్పు ఆఫ్రికానుండి వెళ్ళగొట్టబడిన భారతీయులు దాదాపు వెయ్యిమంది స్వదేశానికి తిరిగివస్తున్నారు. బిటిష్ నౌకా విద్ధాకా వీరిని తీసికొని గతవారం దారెస్సలామ్‌కు వచ్చింది. ఈనౌకలో రెండోమార్క్యుస్ సుండిఐయలు దేరినతర్వాత ఒకమహిళ ప్రవవించినదని నౌకా సంస్థేమ అధికారి తెలిపారు-

తేయాకుపై ఎగుమతి పన్ను రద్దు చేయాలి

పాకెటర్స్ సంఘ అధ్యక్షుని అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 26

తేయాకు ఎగుమతులకు అధిక ప్రోత్సాహాన్నివ్వడానికి తేయాకుపై ఎగుమతి పన్నునుపూర్తిగా రద్దుచేయాలని భారత టీ పాకెటర్సు అసోసియేషన్ అధ్యక్షులు జె. జి. రాలిక్ సన్ కోరాడు.

నిన్న ఇచ్చట వైసంఘ వార్షిక సమావేశములో ప్రసంగిస్తూ పాకెట్ తేయాకుపై విధించబడేకేంద్రగానే మన దేశములో విని యోగింపబడే అన్ని రకాల తేయాకుపై ఎగుమతి పన్నును వేయాలని వీరు సూచించారు- కిలోగ్రాముకు 15 నుండి 45 న-పైచొప్పునఅయామండలాలఇట్టి పన్నును వేయాలని ఇట్టి తేయాకు ఎగుమతి చేయబడేప్పుడు 15 న. పై - చొప్పున రిబేట్ ఇవ్వాలని రాలిక్ సన్ సూచించారు-

చైనా నిర్బంధంలోని భారత యుద్ధ ఖైదీలు

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘ ప్రతినిధుల చూడనివ్వాలన్న అభ్యర్థన నిరాకరణ

జెనీవా, ఫిబ్రవరి 26

చైనా ప్రభుత్వ నిర్బంధములోగల భారత యుద్ధ ఖైదీల చూచుటకు తన ప్రతినిధులకు అనుమతివ్వవలసినదిగా చైనా ప్రభుత్వాన్ని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటి కోరింది.

ఈ రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షులు చైనా ఉపప్రధాని విదేశాంగమంత్రి అగుమార్షల్ చెన్ యికి లేఖద్వారా భారత యుద్ధ ఖైదీలకు అన్ని సౌకర్యాలు కలుగచేయడానికి తగుచర్యలు తీసుకోబడినవని వీరి సమస్యను ఇండియా-చైనా ప్రభుత్వాలు పరిష్కరించుకోగలవని చైనా ప్రభుత్వము తెలిపింది.

"ఇండియా – చైనా ప్రభుత్వాలు పరస్పరం దౌత్యసంబంధాల కలిగి ఉన్నా పెకింగులోని భారత దౌత్య అధికారులు భారత ఖైదీల చూడగలుగడము లేదు, అదే విధముగా ఢిల్లీలోని చైనా దౌత్యప్రతినిధులు భారత దేశములో నిర్బంధములోగల చైనీయుల కలువ వీలులేదు-

ఇప్పుడు చైనా అధీనములో 8219 మంది భారత ఖైదీలు ఉన్నారు.

ఆదనపు భూమిపన్ను వసూళ్ళ కార్యక్రమం

వచ్చే ఆదివారంలోపు పూర్తి వేయాలనిమహబూబ్‌నగర్ జిల్లా రైతుల విజ్ఞప్తి

మహబూబ్‌నగర్, ఫిబ్ర 26

తాలిల్లా గ్రామాదులలో ఈ సంవత్సర ఆదిభూమి పన్ను వసూళ్ళు ఇటీవల పూర్తి అయ్యాయి. తీరిగి ఇప్పుడు ఆదనపు భూమి పన్ను వసూళ్ళకు గ్రామాధికారులు పూనుకున్నారు. ఇందువలన అనేక మంది రైతులు ఈ ఆదనపుపన్ను చెల్లించలేక పోవుచున్నారు. ఈ (ఆదనపు పన్నుల) వసూళ్ళ కార్యక్రమము నిలిపివేస్తూ తిరిగివచ్చే అవి పంటల నుండి వీటిని వసూలుచేయాలని జిల్లా ప్రజలు, రైతులు అధికారులను కోరుచున్నారు.

వల్ల వాటికేమి ప్రమాదం జరుగదు. విద్యుత్ ప్రేరణ నుండి బయట పడగనే ఆ చేపలు మామూలుగా చురుకుగా ఈదడం ప్రారంభిస్తాయి.

మత్స్య సంపదనులెక్కకట్టడానికై ప్రభుత్వం చేసిన ఏర్పాటు ఇది. ప్రస్తుతము పారిశ్రామిక సంబంధమైన మురుగు వల్ల చేపల జనాభా నానాటికి క్షీణించిపోయే ప్రమాదమున్నది. ఇప్పటికి సేకరించిన లెక్కలను బట్టి జలాశయాల్లో నూటికి ఏది వంతులు మురుగు దెబ్బతిని పాడైపోయాయి. మరొక నూటికి ఇరవై అయిదు వంతులు రాదాపు పాడైన స్థితిలోనూ, నూటికి 30 వంతులకు దెబ్బ తగిలే పరిస్థితిలో ఉన్నట్లు తెలిసింది. ఈ లెక్కలు చూస్తే చాలా ఆందోళనకరంగా ఉన్నాయి; ఓసలర్డ్ ఎక్కువైనచో చేపల సంఖ్య సన్నగిలింది. పరిశ్రమల్లో వాడిన రసాయన సంబంధ మురుగు వల్ల మత్స్య సంపదకు తీరని దెబ్బ తగిలింది

పశ్చిమజర్మనీలోని జలాశయాలు, నదులు గాలించి శోధించి పరిశీలనలు జరిపేరు. పైకెత్తిన ఎల్క్ట్రిక్ పరికరం ఉపయోగించడం వల్ల చేపల సంపదను గూర్చియే గాకపోటి ఆరోగ్య పరిస్థితి కూడ తెల్లమయింది. పట్టుబడ్డ చేపపిల్లల సంఖ్య, వాటికి పట్టేతెగుళ్ళు వగైరా వంటి సమాచారం తెలిసింది. చేప గుడ్లకు హానికరంగా ఉండే కాథలను గూర్చి కూడా విషయాలు తెలిశాయి. ఒక్కొక్కసారి మందలు మందలుగా చేపపిల్లలు చచ్చిపోయే. దీనికి కారణం జలపరికరాలు సరియైనవి కాకపోవడమే అని నిర్ణయించబడింది.

పశ్చిమజర్మనీలో మంచినీటిలో పెరిగే చేపలంటే మోజు పడతారు. అందుకని హెస్సెనులోనే మూడు కోట్ల పౌనులు పైగా చేపలు ఈ విద్యుత్ పరికరం ఉపయోగించి పట్టేయి. ఈ పరిశీలనలు ఇతోధికంగా జరిపి మత్స్య సంపదను పెంపొందింపచేయడానికి ప్రభుత్వం పూనుకుంది.

(యు.పి.యస్.)

14 బ్రిటిష్ విమానాల

కొనుగోలుకు చైనా బేరం

బ్రిటిషు ఓవర్‌సీసు ఎయిర్‌వేసు కార్పొరేషన్ ప్రతినిధి వెల్లడి

లండన్, ఫిబ్ర 26

పధ్నాలుగు బ్రిటానియా ఎయిర్‌లైనర్లను తమ స్టాకు నుండి కొనడానికి చైనా ప్రభుత్వం సంప్రదిస్తున్నదని బ్రిటిష్ ఓవర్ సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్ ధృవపరచింది.

చైనా ఎయిర్‌లైన్స్ మరియు ప్రభుత్వ ప్రతినిధి వర్గము ఈవెంబరులో భాగములో లండన్‌వచ్చి ఈ విమానాల వివరంగా పరిశీలించడం పూర్తి చేసింది. ప్రస్తుతంఈవిమానాలు కేంబ్రిడ్జి వద్దగల మార్షల్స్ ఫీల్డులోఉన్నాయి. ఇవన్నీ ఏడు సంవత్సరాల వాటివి.

బ్రిటానియా 102 టర్బో ప్రోప్ ఎయిర్‌లైనర్లు పొరవిమానాలనిఅందువల్ల ఇవి చైనా జరిపే సంప్రదింపులు సఫలమైతే ఆదేశానికి అమ్మబడుతాయని ఈ కార్పొరేషన్ ప్రతినిధి తెలిపాడు- చైనీయులు వినిసి పైవాన్ని చేరవేయడానికి వాడుకోదలచే పక్షములో ఈ విమానాల పైనిక అవసరాలకు సరిగినట్టుగా మార్పులోవలసి ఉంటుంది- ఈవధ్నాలుగు విమానాల ఖరీదు 8న్నర మిలియన్ పౌండ్లు స్టెర్లింగ్‌లు ఉంటుంది.

చేపలవేటకు ఎల్క్ట్రిక్ పరికరాలు

జర్మనీలోని నదులు, సరస్సులను గాలించడానికి కొత్త విధానాలు

ఫ్రాంక్‌ఫర్టు-ఆన్-మెయిన్ ఫిబ్రవరి 26

చేపల వేటలో కొత్తపోకడ పశ్చిమజర్మనీలో రూపొందించారు. పామరునకు ఈ పద్ధతి చేపలవేటలో గారిడీ వలె తోస్తుంది. ఈ కొత్తపద్ధతి రూపొందించిన ధీశాలి, శ్రీ స్ట్రాక్. ఈయన ఉపయోగించిన ఎల్క్ట్రిక్ పరికరంలో ఒక భౌతిక సూత్రమిమిడియున్నది. ధన, ఋణ ధ్రువాల మధ్య విద్యుచ్ఛక్తి ఏర్పడి యుండును అన్నదే ఆ సూత్రము. విద్యుత్తును ఉత్పత్తిచేసే యంత్రం ప్రవాహపు పట్టున ఒక ప్రక్కన ఉంచుతారు. జాలరి రెండు తీగలు చేసుకుని నీటి ప్రవాహం ప్రవేశిస్తాడు. వలకు గల ఇనుపపిడి ధనధ్రువంగా ఉంటుంది. దానికి ఒక తీగకుకలుపుతారు. రెండవ తీగ ఋణ ధ్రువముగా పనిచేస్తుంది. ఇది నీటిలో పెట్టబడి లాగ బడుతుంది. నడుమువరకు ఉన్న రబ్బరు బూట్లు జాలరికి విద్యుదాఘాతం తగలకుండా కాపాడుతాయి. విద్యుత్ క్షేత్రంలోని ప్రేరణ చేపలు కదలలేక పైకి తేలతాయి. అప్పుడు వాటిని తేలికగా పట్టవచ్చును. ఈ విధంగా చేయడం

ప్రస్తుతాంశం:

చైనాబలాలు మరోసారి దాడి జరుపుతాయా?

సరిహద్దువెంబడి అనేక రోడ్ల నిర్మాణం

క్రమక్రమముగా చలి వెనుకబడుతున్నది. ఎడతెరపిలేక హెచ్చుతున్నది గాలి దుమారాలు మొదలవుతున్నవి. వసంతాగమనానికి సూచనలివి. మనోహరమయిన రంగురంగుల పువ్వులు కన్నుల పండువు కలిగిస్తూ మనస్సుకు ఎంతో ఆహ్లాదంకలిగించే సమయమిది కాని ఈదేశంలో మనకుమాత్రం యీసారి వసంతఋతువు అంత ఆనందదాయక మయినదని చెప్పడానికి వీల్లేదు. నిజానికి మనకు ఒకహెచ్చరికగా వస్తున్నది ఈ వసంతం. మన సరిహద్దుల్లో ప్రశాంతత భగ్నమయిపోతుందా? చైనాబలాలు మరోసారి దాడిజరుపుతాయా మనపైన. యివే మనల్ని వేధిస్తున్న ప్రశ్నలు. తమకు వచ్చినంత దూరమువరకు వెళ్ళిపోయినారు చైనావారు కానిమనసరిహద్దులకు అనతిదూరములోనే వారు తమ సైనికబలగాన్ని పటిష్ఠంచేసుకున్నారు సరిహద్దువివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోడానికగల అవకాశాలను అన్వేషించడానికి వారు నిరాకరించారు. పోరాటం చల్లారకుండా సమిధలుతేస్తూనే ఉన్నారు. నిక్కించి ఆనుకొనిఉన్న చుంబిలోయలో చైనా బలాలను విపరీతంగా చేర్చారు. భారత దేశపటంవైపుకనుకటక్కసారి చూస్తే అసలు దీని అర్థమేమిటో బోధపడుతుంది. ఈ చుంబిలోయలో అన్ని హంగులూగల సైన్యం గమక వచ్చి ఉండీ అంటే ఇంకా దిగువన నిలిగురిదాకా చొచ్చుకురావడానికిపూనుకుంటే అంటే పశ్చిమ బెంగాల్‌కే కాదు, బీహార్ రాష్ట్రానికి కూడా హానికరముగానే పరిణమిస్తుంది. నేపాలో మెక్ మోహన్ రేఖకు వెనక్కివెళ్ళారు చైనావారు. కాని ఆ రేఖకు ఉత్తరముగా బ్రిహ్మండమయిన సైనికస్థావరమును యేర్పాటు చేసుకున్నారు' బహుశా సైనిక ప్రయోజనంతోపాటే కావచ్చు వారు సరిహద్దు వెంబడే అనేక రోడ్లు వేస్తున్నట్లు సమాచారం అందుతున్నది అర్థక్‌లో మనదేశానికిచెందిన యెన్నో ప్రదేశాలను చైనా సైనికులు ఆక్రమించుకొని ఉన్నారు. ఇటీవల చలికాలపు రోజులలో వారుసైనికముగా తమబలాన్ని పెంపొందించుకున్నారనడములో అనుమానము ఏదీ తిండగక్కర లేదు. అంటే వారు మరోసారి దాడిజరిపే ప్రమాదం ఏమాత్రం సన్నగిల్లలేదన్న మాట. కొలంబో ప్రతిపాదనలపట్ల చైనా ప్రభుత్వంప్రదర్శించిన వైఖరినిబట్టి చూస్తేనే ఈ విషయము బోధపడుతుంది. కొలంబో సమావేశములో పాల్గొన్న రాజ్యాలు కొన్నిటి తరపు వాయిదులు స్వయముగా వెళ్ళి సంగతి సందర్భాలు వివరించి ప్రతిమాలినప్పటికీ కూడా యేవో తమకు తోచిన షరతులు లేకుండా యీ ప్రతిపాదనలను ఒప్పుకునేందుకు సిద్ధంగా లేమని చైనా ప్రభుత్వం స్పష్టంచేసింది. అంటే యీ ప్రతిపాదనలను వారు నిరాకరించారనే అర్థం అవుతున్నది.

ఒకవైపు ఈకొలంబో ప్రతిపాదనలను నిరాకరిస్తూనే చైనాప్రభుత్వం రాజకీయ దౌత్యరంగాలలో భారత దేశంపైన విరుచుకుపడటం మొదలు పెట్టింది. ఒక్కరోజు ఆరోజు అని లేకుండా నిర్విరామముగా పెకింగు ప్రతిధారక ప్రబుద్ధులు అర్థశాస్త్రవిద్యని సాధించేందుకు మనంసాగిస్తున్నకృషిని దుమ్మెత్తిపోస్తున్నారు. ఏ రాజ్యకూటమికో చెందకూడదు అన్న విధానము నుంచి మనం తప్పుకున్నామని లోకానికి చాటాలని వారి తాపత్రయము. సామ్రాజ్యవాదుల ప్రయోజనంతోనం మనం పని చేస్తున్నామని చూపాలని కూడా వారు ఆవేశపూర్వకంగా ప్రయత్నిస్తున్నారు. ఆసియా-ఆఫ్రికా దేశాలన్నిటిలోనూ చైనావారు చేస్తున్న ప్రచారమంతా ఒక్కటే — భారతదేశానికగల మంచిపేరుమసకబారాలని చూడటం.

కమ్యూనిస్టు దేశాలమధ్యనే చైనావారు శాంత వ్యతిరేక ప్రచారోద్యమాన్ని ప్రచండముగా సాగిస్తున్నారు. సోవియట్ యూనియన్‌తోనూ, ఇతర కమ్యూనిస్టు దేశాలతోనూ మనకుగల మైత్రి సత్సంబంధాలను చెడగొట్టడానికే వారు ఈపనిచేయడం, వీటన్నిటిని బట్టి మనకు ఒక విషయం బోధపడుతుంది. మనపట్ల చైనా శాంతిని కొంత కాలపోతే కొంతవరకయినా తగ్గించుకోడానికి బదులు చైనా ప్రభుత్వము సాధ్యమయినన్ని విధాలా మనకు కెడుదు తెచ్చిపెట్టడానికే ప్రయత్నిస్తున్నది. ప్రతి రంగములోనూ మనకు సవాలుగానే పరిణమించింది. కనుక పరిస్థితి ఇలా ఉన్నప్పుడు అప్రమత్తకరమయిన వసంతఋతువు వచ్చినా కూడా మనం విశ్రమించేందుకు వీలు లేదు. ఒక్కచైనికరిశ్యానేకాదు, ఆర్థిక, రాజకీయ, దౌత్యరంగాలలోకూడా మనం ఈ సవాలును యెదుర్కొనవలసి ఉంది. ఇంకా దీర్ఘకాలంపాటే మనదేశప్రజానీకం చైనా సవాలును ఎదుర్కొనవలసి ఉంటుంది. అంటే ఇంకా యెక్కువమంది సైనికులు, ఎక్కువఆయుధాలు ఎక్కువ ఆహారము, ఎక్కువ ఇనుము, ఉక్కు, విద్యుచ్ఛక్తి--ఒకటేమిటిఅన్నీ ఎక్కువగా కావలసివస్తాయన్నమాట ఉత్పత్తిరంగాలన్నిటిలోనూ కూడా బాగా వృద్ధిపరిగి ఎక్కువగా పరుకులు వస్తువులూ తయారుకావలసి ఉంటుందన్నమాట. మనము వేటిని గురించి అయితే ప్రాణప్రదంగా భావించుకుని కాపాడ

సెంట్రల్ రైల్వే
నోటీసు

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునదేమనగా — ఇప్పటి వరకూ సెంట్రల్ రైల్వే షోలాపూర్ డివిజన్‌లోని స్టేషన్‌లకు బుక్ చేయబడిన సరుకుల్లో కొడిపోయిన వాటికి, నష్టపోయిన వాటికి సంబంధించిన నష్టపరిహారపు క్లెయిములను బొంబాయి (వి.టి) లోని చీఫ్ కమర్షియల్ మేనేజరు సెంటెంట్ (క్లెయిమ్స్) పరిశీలిస్తున్నారు. 1963 మార్చి 1 నుండి యీ క్లెయిములన్ని సికింద్రాబాద్‌లోని సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ మేనేజరు సెంటెంట్ పరిష్కరిస్తారు.

6 వ సంయుక్త వారం
జాపిటర్ పిక్చర్స్:
వాల్మీకి
(తెలుగు)
దర్శకత్వం: సి. ఎస్. రావు
సంగీతం: ఘంటసాల
సాగర్- హైదరాబాద్
మనోహర్- సికింద్రాబాద్
ఆటలు: 2.45, 6.00, 9.45.
—ఈస్టిండియా విడుదల.

నేటి రాత్రి
విచిత్రవీరుడు
(తెలుగు)
తా: రాజసులోచన, సూర్యకళ, యస్. యస్. ఆర్.
పాటలు: ఘంటసాల, సత్యం, శీల, జమునరాణి.
రాజేశ్వర్ టాకీస్
సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-30

100 వ
సంయుక్త రోజు
జయంతి పిక్చర్స్ వారి
శ్రీ కృష్ణార్జున యుద్ధము
(తెలుగు)

ప్రభాత్- హైదరాబాద్
8 ఆటలు: 2-45, 6-15, 9-30
ప్యారడైజ్- సికింద్రాబాద్
ఆటలు: 6-30, 9-45
—విజయ విడుదల



హైదరాబాద్-ఎ
గురువారం ఫిబ్రవరి 28
405.4 మీ (740 కిలోసై)
ఉ: 6-30 సుప్రభాతం, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని 6-55 మాతృముత్తావళి, 7-00 తె-వా., 7-15 క్షేత్రస్తుతాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7-30 శాస్త్రీయ సంగీతం, 8-00 అం-వా. 8-15 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.
మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీలకు (ఉర్దూ). 1-30 లలిత సంగీత్, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-30 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.
సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 ఉర్దూలో కథల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటి లోకలకు, 7-30 ఉ-వా, 7-45 ముదిగొండా వెంకటరామయ్యర్ రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 గజాననరావ్ జోషీ: పయొనిర్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 కవితాగోష్ఠి: దేశరతనపై కవిత, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు—వి
89.42 మీ (3355 కిలోసై)
ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె. 7-45 ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
మ: 11-40 హైదరాబాదు ఎ వలె 12-10 వీణ: నిలయవిద్వాంసుడు, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఉ. మీనాక్షి. 1-30 హైదరాబాద్ ఎ వలె. 2-00 ఉ.మీనాక్షి. 2-30 ప్రసార సమాప్తి.
60.12 మీ (4990 కిలోసై)
సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 రాష్ట్రవేదిక, సహకార మార్కెటింగ్ సంఘాలు, 7-45 హైదరాబాద్ ఎ వలె. 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీ (840 కిలోసై)
ఉ: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, 6-55 మాతృముత్తావళి, 7-00 తె-వా, 7-15 వేటి విశేషం, 7-20 దేశభక్తి గేయాలు 7-30 ఎస్-ఆర్-జానకి రామన్, 8-00 అం-వా, 8-15 తెలుగు: వేణువు, 9-00 ప్రసార సమాప్తి.
మ: 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 భారతదేశము: వైవాహికం రూపకము, 12-30 కార్మికుల కార్యక్రమము. (హైదరాబాద్ నుండి రిలే). 1-00 ఎమ్- నరసింగరావు: వీణ, 1-30 మడిమాల, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.
సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి, (మద్రాస్ నుండి రిలే, 8-30 రేడియో న్యూస్ రీల్, 8-40 లలిత సంగీతం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా,

లేఖావళి

మారేడుపల్లిలోని కబ్జాలమండి అర్యా!

నిరుంధరాబాదు మారేడుపల్లిలోని బ్రూక్‌బాండ్ కంపెనీ ఆఫీసు ఎదురుగా ఈమధ్య ఒకకబ్జాలమండీని పెట్టినారు. ఈ ప్రదేశములో రోడ్డు యిరుకుగా ఉండుటవలన మండీకి వచ్చిపోయేబండ్ల రద్దీవలన ప్రజల రాకపోకలకు చాలయిబ్బంది అగుచున్నది.

ఈమధ్య ఒకప్రమాదముకూడ కలిగినది. ఇటువంటి అవరోధాన్ని తొలగించి పురవాసుల క్షేమ లాభములకు పూనుకోవలసినదిగా కరప్షన్ అధికారులను ప్రార్థించుచున్నాను.

ఇట్లు
ఒక ప్రేక్షకోభిలాషి

కొత్తపింఛనునిబంధనల ఎన్నిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

పాతపింఛను నిబంధనలు పూర్తిగా గానీ, లేదా పాత, క్రొత్త పింఛను నిబంధనలు సమిష్టిగా గానీ అనువర్తించి, 1960 ఏప్రిల్ 22న పార్లమెంట్‌లో వున్నట్టి, లేదా రిటైరుకావడానికిముందు సెలవుమీద వున్నట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు యిప్పుడు ఈ క్రొత్త పింఛను నిబంధనలను (అప్పుడప్పుడు చేయబడే మార్పులతో సహా) ఎన్నుకోవచ్చునని ఆర్థికమంత్రిత్వశాఖకు చెందిన ఖర్చుల వ్యవహారాల విభాగంపై వేడోక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది. 1958 నవంబరు 28లోగా యీఎన్నిక చేయాల్సివున్నది. మిగతా వివరాలు రాగాను ఆ వ్యక్తులు పనిచేస్తున్న లేదా వారు రిటైరు కావడానికి ముందు సేవచేసిన డిపార్టుమెంట్ లేదా ఆఫీసు అధికారికి వ్రాసుకోవాలి.

మైసూరులో జాతీయ క్రమశిక్షణ కళాశాల

త్వరలోనే ఏర్పరచబడుతుందని మైసూర్ విద్యామంత్రి ప్రకటన

మంగ్లూర్, ఫిబ్రవరి 26

మైసూరు రాష్ట్రంలో త్వరలోనే జాతీయ క్రమశిక్షణకళాశాల ఏర్పరచబడుతుందని మైసూరు విద్యామంత్రి ఎస్- ఆర్- శాంతి నిన్న తెలిపారు.

ఈ కళాశాలలో మైసూర్, మదరాసు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌ల నుండి 600 విద్యార్థులు చేర్చుకోబడుతారు. వీరిలో మైసూరు విద్యార్థుల కోటా 150 ఉంటుంది.

ఇక్కడి ప్రభుత్వ కళాశాలలో క్రొత్తగా కట్టిన సైన్సుబ్లాకుకు ప్రారంభోత్సవముచేస్తూ శ్రీ శాంతి పై విషయాన్ని తెలిపారు. మైసూరు రాష్ట్రములో ఎన్—సి—సి— విస్తరింపగలదని అందుకై రు. 85 లక్షలు కేటాయించబడినవని వీరు తెలిపారు.

మైసూరులో మూడవ విశ్వవిద్యాలయ స్థాపన ప్రస్తుతఆత్యవసర పరిస్థితి పూర్తి అయిన తర్వాత జరుగుతుందని వీరన్నారు.

నాచారం శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 26

గచ్చిబౌలి తాలూకాలోని నాచారంగుట్టపై వేంచేసివున్న శ్రీ లక్ష్మీనృసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు వచ్చేనెల 17వతేదీ నుంచి 25వ తేదీవరకు జరుగుతాయి- మార్చి 24న రథోత్సవం, మరుసటిరోజు శతఘటాభిషేకము నిర్వహించబడతాయి. ఈ ప్రాంతంలో కలరావ్యాధి పూర్తిగా తగ్గినదని, భక్తులు సంకోచించకుండా ఉత్సవాలకువచ్చి భగవద్దర్శనము చేసుకోవచ్చునని దేవస్థాన పాలకవర్గము తెలియచేస్తున్నది.

9-15 (ఢిల్లీ నుండి రిలే) 9-30 కవితాగోష్ఠి (హైదరాబాద్ నుండి రిలే), 10-00 సంగీత రూపకముల నుండి పాటలు, 10-15 శ్రీరంగం గోపాలరత్నం, 10-35 ప్రసార సమాప్తి.

తెలంగాణా మున్సిపల్ ప్రాంతాల అభివృద్ధికి

విడివిడిగా రూ 20 లక్షలు

గ్రాంటు యివ్వాలని ప్రాంతీయ సంఘానికి, ప్రభుత్వానికి గద్వాల మున్సిపాలిటీ విజ్ఞప్తి

గద్వాల, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్ అవతరించిన తర్వాత తెలంగాణాప్రాంతములోని పి.డబ్ల్యు.డి. రోడ్లు, జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులకు విడివిడి అభివృద్ధి పథకాలు అమలుపరుచుటకయి ప్రాంతీయ సంఘము నిధులను కేటాయిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ ఇదేవిధంగా పరిమితఆదాయంవచ్చుటవల్ల అభివృద్ధి సాధించుటకు అవకాశాలులేని ఇక్కడి మున్సిపాలిటీలకు కూడా విడివిడిగా రూ20లక్షలు గ్రాంటురూపంలో కేటాయించవలసిందని రాష్ట్రప్రభుత్వానికి ప్రాంతీయసంఘానికి గద్వాల మున్సిపాలిటీ విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానము చేసింది.

గద్వాలలో అభివృద్ధి పనులకు సంబంధించిన పథకాలు అమలుజరుపుటకై తనకు రూ20 లక్షలు మంజూరు చేయవలసిందని అభ్యర్థిస్తూ పట్టణ అవసరాలను తీర్మానంలో వివరించింది. ఈపనులను ప్రభుత్వాధికారులకు తెలియచేసే అధికారాన్ని పట్టణ మున్సిపల్ అధ్యక్షునికి ఇచ్చినట్లు దానిలో తెలుపబడినది. ఈతీర్మాన ప్రతులను ప్రాంతీయ సంఘాధ్యక్షునికి, రాష్ట్రమంత్రులకు పంపుతూ స్థానిక మున్సిపల్ అధ్యక్షులు యీనెల 15వ ఒకతీర్మానంకూడా ప్రకటించారు. అయన తమ లేఖలో యీ ప్రాంతములోనికి మున్సిపాలిటీలకు కేటాయించేమొత్తాలను గ్రాంట్ల రూపములో వుండాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ గద్వాల చరిత్రను ప్రస్తావించి పట్టణ అవసరాలను యీ క్రింది విధముగా పేర్కొన్నారు. వాడు గద్వాల రాజుల యేలుబడిలో వుండి ఒక సంస్థానముగా విలసిల్లింది. ఈ పట్టణ అభివృద్ధికి దోహదము చేయుమంచినీటిపారుదల సౌకర్యం మురుగునీటిపారుదలసౌకర్యము దుమ్ములేవని సర్పెన్ రోడ్డు యేర్పాటు చేయవలసిన అవసరమెంతయినా వున్నది. కర్నాటక ప్రాంతంలో వీనమైవున్న గద్వాల తాలూకా యిటీవల ఆంధ్రప్రదేశ్‌కు బదిలీచేయబడినది- గద్వాలపట్టణంలో 8వ తరగతికి చెందిన మున్సిపాలిటీ 1952లో యేర్పాటుచేయబడినది- పట్టణము 7 వార్డులుగా విభజించబడినది. దీని పైభాగాన్యము 1 న్నర చ॥మైళ్ళు. మున్సిపల్ అధీనప్రాంతము విస్తరించేయాలన్న ప్రతిపాదన ఉన్నతాధికారుల పరిశీలనలో వున్నది. 1931 సంవత్సరపు జనాభాలెక్కల ప్రకారం గద్వాల 16890 జనాభాకలిగివున్నది. చెంగాన్‌పల్లి, అగ్రహారం, దొడ్డాపల్లి మొదలయిన శివారు ప్రాంతాలు మున్సిపల్ అధీనప్రాంతంలోకి వీనమైతే పట్టణజనాభా20వేలకు పెరిగే సూచనలున్నవి. కర్నాటక ప్రాంతంలో వీనములు వున్న రోజులలో గద్వాలలో యెలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగలేదు ఆర్థికపల్ల మురుగునీటిపారుదల సౌకర్యం, రోడ్లుకూడా కల్పించలేకపోయినవి. ఇటీవల ప్రజాకోకల మంత్రి డా॥ ఎం-చెన్నారెడ్డి గద్వాలకు వచ్చిన సందర్భంలో పట్టణమున్సిపాల్టీ ఆయనకుఅందజేసిన వినతిపత్రములో దుమ్ములేవని రోడ్డువేయుటకు మంచినీటిసరఫరా, మురుగునీటి పారుదల సౌకర్యాలకు సంబంధించిన పథకాలు అమలుకు అవసరమయ్యే సొమ్మును మంజూరు చేయవలసిందని అభ్యర్థించటం జరిగింది. పట్టణ మున్సిపాలిటీ ఆస్తి, వృత్తి, వి-ఎం-పన్నులు, మార్కెట్లు, ఇంకు పథకాలు మొదలయిన వాటి ద్వారా మొత్తము రూ 48,450లు వార్షికముగా ఆదాయము వస్తున్నది. విపోదపువన్నుకింద రూ18వేలు, టోల్ పరిహారంకింద రు8 వేలు ప్రభుత్వరిమజూరుచేస్తున్నప్పటికి దీనిఆదాయం రూ30వేలకు చాటటంలేదు. దీఖర్చుపద్దతులనుపరిశీలిస్తే రూ72వేలకు పైబడుచున్నది. ఈ పరిస్థితుల్లో స్వకీయపై ఆధారపడి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశాలే మున్సిపాలిటీలేవు- నేడుఉరిలోవున్నప్రధాన వీధులు వాటినికలుపురోడ్లు అధ్వాన్న స్థితిలో వున్నవి- తెలంగాణాజిల్లాలోని మున్సిపాల్టీలకు డబ్బుకేటాయించేసమయంలో గద్వాల పరిస్థితులను సావధానముగా పరిశీలించి యీ మున్సిపాల్టీ ప్రత్యేకప్రాముఖ్యమిచ్చవలసిందని ప్రభుత్వానికి ప్రాంతీయసంఘానికి గద్వాలమున్సిపల్ చైర్మన్ శ్రీ డి.కె. సత్యారెడ్డి తమలేఖలో విజ్ఞప్తిచేశారు.

విద్యార్థి నాయకుని నిరశన దీక్ష

అలహాబాద్, ఫిబ్రవరి 26

విద్యార్థులు కొన్ని డిమాండ్ల సాధనకు వైస్ ఛాన్సలర్ కార్యాలయం ముందు అలహాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘ కార్యదర్శి సత్యజీత్ త్రిపాఠీ నిన్నటి నుండి నిరశనదీక్ష బూనాడు.

సహకార రంగంలో రాష్ట్రం సాధించిన ప్రగతి

హైదరాబాదు, ఫిబ్రవరి 23

సహకార రంగములో ఆధిక్యత సాధించేదుకయి ఇతర రాష్ట్రములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పోటాపోటీలుపడి కృషిచేస్తున్నవి.

1951 జూన్ 30వ తేదీ రిజర్వు బ్యాంకాఫ్ ఇండియా విడుదల చేసిన లెక్కల ప్రకారము ఈ రాష్ట్రములో వివిధ రకాలకు చెందిన కోవరేటివ్ సొసయిటీలు 2,719 వున్నాయని యిది దేశములో 5వస్థాన మాక్రమించిందని మద్రాసురాష్ట్రం దీనితర్వాత స్థానమాక్రమించిందని తెలుపబడింది- సహకారసంస్థల సభ్యత్వం విషయములో మద్రాసురాష్ట్రము ఈ రాష్ట్రమును అధిగమించింది. అక్కడ సభ్యత్వము 41.78 లక్షలువుంటే ఇక్కడ 38.86 లక్షలు వున్నదుకనే యిది తరువాత స్థానాన్ని పొందగలిగింది. సంస్థల వాడకపు మొత్తముల విషయములో మద్రాసు రాష్ట్రమునకు రూ-1.6186 కోట్లువుంటే ఆంధ్రప్రదేశ్‌కు రూ-180.67 కోట్లు వున్నది.

ప్రాథమికభూమితనఖా బ్యాంకుల విభాగములో యీ రాష్ట్రము లో 1,98,61 మంది సభ్యులున్న కారణాన యిది ప్రథమ స్థాన మాక్రమించింది. మద్రాసులో 1,95,165 సభ్యత్వము ఉన్నది. యీ రాష్ట్రములో ఈ బ్యాంకుల వాడకమునిమిత్తమురూ-788.78 లక్షలువుంటే మద్రాసుకురూ.720.40 లక్షలువున్నవి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతము 114 భూమితనఖాబ్యాంకులు రాష్ట్రమునకు చెందిన ఆయా ప్రాంతాలందు నెలకొల్పబడి వున్నవి- వీటి వాడకము నిమిత్తము రూ-11కోట్లు మొత్తము కలదు- ఈసందర్భములో మద్రాసుకు సంబంధించిన యిప్పటివివరాలు అందుబాటులోలేవు- రాష్ట్రము లోని సహకార భూమితనఖా బ్యాంకులను అభివృద్ధిచేయుటకయి రాష్ట్రప్రభుత్వంచే నియమించబడ్డ 6 గురు డిప్యూటీ రిజిస్ట్రార్‌లలో నలుగురు ఆంధ్రప్రాంతంలోను యిద్దరు తెలంగాణాప్రాంతములోను పనిచేస్తున్నారు.

లండన్ నుండి సోమాలి రాయబారి పసంహరణ

వైరోబి, ఫిబ్రవరి 26

కెన్యా ఉత్తర సరిహద్దు జిల్లాలలో కొంతభాగం తనకు చెందాలన్న క్లెయిముపై లండన్‌లోని సోమాలి రిపబ్లిక్ రాయబారి విలిచి చుకోబడుతున్నాడు. సోమాలి ప్రభుత్వం యీ అంశంపై తీవ్రంగా ఆలోచిస్తున్నది- గత శుక్రవారం సోమాలి రాయబారి మహమద్ అబ్ది అల్లె బ్రిటిష్ ప్రభుత్వానికి ఒకపత్రాన్ని అందచేస్తూ తమ పరిశీలనత్వం తన క్లెయిమును మాకు కోరోదని చెప్పాడు-

"కారియా న్యూస్" అసత్యప్రచారం

ప్రతులు ప్రభుత్వ స్వాధీనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

1962 నవంబరు 1 వ తేదీ గల "కారియా న్యూస్" పత్రిక ప్రతులన్నిటిని కేంద్ర ప్రభుత్వము నిషేధించింది.

ఈ పత్రిక కాలూకు నెంబరు 80 సంచికలో "సంప్రదింపులు జరపాలని చైనా చేసిన ప్రతిపాదనలను భారతదేశము వమ్ముతింపాలి" అని ఒక వ్యాసము ప్రచురించబడటమేగాక ఆ వ్యాసములో భారతదేశము "చైనా భూభాగముపై దురాక్రమణ జరపడమేగాక, సంప్రదింపులద్వారా చైనా భారతదేశ సరిహద్దు సమస్యను పరిష్కరించటానికి చైనాచేసిన ప్రయత్నాలను విఫలం చేసింది" అనివ్రాయబడింది.

ఆ పత్రిక కాలూకు ఆ సంచికమగానీ లేదా దానిలోని భాగాలను తర్జుమాలనుగానీ అమ్ముకం పంపిణీలను నిషేధిస్తూ 1952వసంవత్సరపు భారతరక్షణ నిబంధనల క్రింద భారత ప్రభుత్వము ఉత్తరువులను జారీచేసింది. ఆ సంచిక పత్రికులను కలిగి ఉన్నవారు వాటిని స్థానిక పోలీసు అధికారులకు అందచేయాలని ఆ ఉత్తరువులో ఆదేశించబడింది.

నర్సంపేట పాడికేంద్రం రద్దు ప్రతిపాదన

ప్రభుత్వదృష్టిలో లేదని వ్యవసాయ మంత్రి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 26

రాష్ట్రంలో రిసెర్చ్యూలాకు చెందిన అన్ని కార్యాలయాలలోను 180 మంది "కాపిస్టులు" పనిచేస్తున్నారని వారి అరుగురు పీస్‌రైటు వర్కర్లుగా పనిచేస్తున్నారని రిసెర్చ్యూమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ డి. రాములు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆంధ్రప్రాంతంలోని రిసెర్చ్యూ కార్యాలయాలందు పనిచేసే కాపిస్టులకు నెలకు రూ 12 లు నుంచి 15 లు వరకు వేతనము నిర్ణయించబడినదని వారికి నెలకు రూ 80 లు కి.ఎ. యివ్వబడుచున్నదని తెలంగాణా ప్రాంతములోని కాపిస్టులకు నెలజీతము నిర్ణయం కాలేదన్నారాయన. రాష్ట్రంలోని ఉభయ ప్రాంతాలందు పనిచేసే కాపిస్టులకు ఒకేనూదిరి డి. ఎ. యివ్వాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోవున్నదని రిసెర్చ్యూమంత్రి తెలియచేశారు.

"ఆంధ్రప్రదేశ్" పత్రిక ప్రతులను గ్రామపంచాయతీలకు ఉచితంగా సరఫరాచేయటంలేదని సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శ్రీ అయ్యవురెడ్డి ప్రశ్నకు జవాబు చెప్పారు. అయితే సమాచారపౌరసంబంధాలశాఖచే విడుదల చేయబడే తదితర ప్రచారసాహిత్యం (బుక్‌లెట్లు కరపత్రాలు మొదలైనవి) జిల్లాసమాచార పౌరసంబంధాల శాఖలద్వారా పంచాయతీలకు తదితర సంస్థలకు ఉచితంగా అందచేయబడుతున్నదనిఆయన పేర్కొన్నారు.

వరంగల్ జిల్లా నర్సంపేటలో నెలకొల్పబడ్డ పాడికేంద్రాన్ని రద్దుచేసే ప్రతిపాదన ప్రభుత్వదృష్టిలో లేదని రాష్ట్రవ్యవసాయం అడవులు శాఖల మంత్రి శ్రీ ఎ. జగన్నాథరెడ్డి శ్రీ ఎ. చిరంజీవులు ప్రశ్నకు సమాధానము చెప్పారు.

ఈ కేంద్రానికి భవనాలు మొదలైనవి నిర్మించుటకు 1960-61 లో రూ 2,27,188 ల మొత్తము వెచ్చించబడిందని, 1961-62లో రు 1,86,075లు మొత్తము ఖర్చుఅయిందని ఆయన చెప్పారు. నర్సంపేట పాడికేంద్రము కొరకు 122 పశువులు ఖరీదుచేయుటకు రూ 1,19,472 లు ఖర్చు అయినవని కేంద్రంకొరకు 1248 యకరాల భూమి ఆటవీశాఖనుంచి నేకరించటం జరిగిందని రాష్ట్రమంత్రి శ్రీ ఎ- జగన్నాథరెడ్డి వివరించారు- విశాఖపట్నంలోని పాడికేంద్రాన్ని గురించి ప్రస్తావించి 1959 లో అక్కడ 259 గేదెలు 30 ఆవులు వున్నవని 1960 251 గేదెలు 38 ఆవులు కలవని 1961 లో వరుసగా 256,42 లు వున్నవని ఆయన చెబుతూ యీ 3 యేళ్ళలో వీటిని కొనుటకు అయినమొత్తాల వివరాలను తెలిపారు- ఈ కేంద్రము 13 మంది శాశ్వతఉద్యోగులువున్నారని 31మంది శాశ్వాలిక ఉద్యోగులు కలరని వ్యవసాయ మంత్రి చెప్పారు- ఇంతవరకు 339 పంచాయతీ సమితులలో కోళ్ళ పెంపకము కేంద్రాలు తెరవబడ్డాయని 61 సమితులలో మత్స్యపెంపకము కేంద్రాలు నెలకొల్పబడ్డాయని ఆయన శ్రీ గున్నయ్య ప్రశ్నకుచెప్పిన జవాబులో వివరించారు- గ్రామస్థాయిలో కోళ్ళపెంపకపు కేంద్రాలు అభివృద్ధి చేయబడుచున్నవన్నారు-

బొంబాయి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

బొంబాయి, ఫిబ్రవరి 26

ప్రఖ్యాత వైద్యుడు ప్రపంచ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆర్- వి- సాఠె బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షునిగా నియమింపబడినారు- వీరు డాక్టర్ వి. ఆర్- భావ్‌ల్కర్ మార్చి నెల మొదటితేదీన బాధ్యతలుకుంటారు.

శ్రీ సోహన్‌లాల్ బద్దువా

వ్యవసాయ మార్కెటు కమిటీ అధ్యక్షుడుగా యెన్నిక

సిద్దిపేట, ఫిబ్రవరి 26

స్థానిక మార్కెటింగ్ కమిటీ ఆఫీసులో యీనెల 21న శ్రీ వి. మల్లారెడ్డి సిద్దిపేట (మునిసిపల్ చైర్మన్) అధ్యక్షతన వ్యవసాయ మార్కెటు కమిటీ అధ్యక్షుని యెన్నిక జరిగినది. నలుగురువర్తక సభ్యులు అర్హరు వ్యవసాయ సంఘసభ్యులు, మరియు ఒక మునిసిపల్ సభ్యుడు వెరసి మొత్తము 11 మంది సభ్యులు యీ సమావేశానికి హాజరై కమిటీఅధ్యక్షపదవికి స్థానిక వర్తకప్రముఖులు శ్రీ సోహన్‌లాల్ బద్దువా గారిని యేకగ్రీవముగా ఎన్నుకున్నారు.

పనామా టాంకర్ నౌకకు ప్రమాదం

హేగ్, ఫిబ్రవరి 26

ఒకబ్రిటిష్ టాంకర్ నౌకతో గ్రుద్దుకున్న పనామా టాంకర్ నిల్వలోనికి ఎనమిదిమంది జాగ్రత్తచేయడము లేదు. మరో ఇద్దరు చనిపోయారని తెలుస్తున్నది- ఈ పనామానౌకలో మంటలు రగిలినవి- ఈ మంటలు బ్రిటిష్ టాంకర్‌కు గూడా అంటుకున్నవి.

కళాశాలలు, యూనివర్సిటీల అధ్యాపకుల వేతనాల స్కేళ్లు

దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉండాలనిఅభ్యర్థన

కలకత్తా, ఫిబ్ర 26

దేశంలోని అన్ని కళాశాలలు విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులకు వేతనపు స్కేళ్ళు ఏకరీతిగా ఉండాలని అఖిలభారత విశ్వవిద్యాలయ మరియు కళాశాల అధ్యాపకుల సంస్థల ఫెడరేషన్ నేడు కోరింది.

నిన్నటితో ఈ ఫెడరేషన్ రెండు రోజుల సమావేశాలుముగిసినవి. అన్ని విశ్వవిద్యాలయాలు కళాశాలల కార్యకర్తలకు రు.400-950 స్కేలుకంటేతక్కువ ఇతరరకాలకు చెందిన అధ్యాపకులకు వేరే సముచితమైన స్కేలు ఉండాలని ఒకతీర్మానములో ఈఫెడరేషన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. రాష్ట్రాల స్థాయిలోగూడా గ్రాంట్స్‌కమిషన్‌ల ఏర్పరచాలని కళాశాల మరియు యూనివర్సిటీ అధ్యాపకులకై ఏకరీతి ఉద్యోగ నిబంధనలు ఏర్పరచాలని ఈ ఫెడరేషన్ మరోతీర్మానంలో కోరింది.

ఈసమావేశము ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర కళాశాల మధ్యగల వ్యత్యాసాల తొలగించాలని గూడా కోరింది. విద్యార్థులలో గల క్రమశిక్షణా రాహిత్యంగూర్చి విశ్వవిద్యాలయాలు కళాశాలల్లో ఇరువది మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుని చొప్పున ఉండాలని అధ్యాపకులు విద్యార్థుల మధ్య సంబంధాలు పెరగాలని ఈసమావేశం సూచించింది.

బంగారంనిధి సేకరణకు తోడ్పడండి

రాష్ట్రంలోని స్వర్ణకారులకు శ్రీ పి, ఎస్. ప్రకాశరావు విజ్ఞప్తి

కాకినాడ, ఫిబ్రవరి 26

ఆలిండియా అర్బన్స్ ప్రాప్సు ఆసోసియేషన్ రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ డి. ఎస్. ప్రకాశరావు స్వర్ణకారులందరికి విజ్ఞప్తి చేస్తున్నారు.

శుష్కనినాదాలూ, అవసరం లేని సభలూ, వ్యర్థపు రేగింపులూ, ఆడంబర సభలు వదలి, నిర్దుష్టమగు కార్యక్రమము రూపొందించుకొనండి,

ఇంతటితో బంగారం మనలను వదలడం మన మంచికొరకే అని తోస్తున్నది. ఇంతకాలం యీస్వర్ణవృత్తితో జీవితాలుగడుపుతున్నాం. మాటికి పదిమంది అయినా చల్లని నీడలో తలదాచుకొన్నామా? వృత్తిలో గిట్టుబాటులేదు. ఇంకవన్నెతగ్గితే చేయించుకొనేదెవరు? ఆవద్దాలుగుకేరక్టరు మవర్ణనున్నా ఎక్కడనుంచి వస్తుంది? ఇచ్చిబామనం దానితో సన్నిందులోని వృత్తిలోవున్నా గడిచే విధానం పండితోపవదర. ఇకమనకు బంగారం వద్దు. బంగారం పని అవసరేవద్దు. దేశానికి బంగారం కావాలి. ప్రభుత్వవిధానము నకు తోడ్పడదాం. బంగారం కంటాలులోద్దు నియమాలు మనం పాటించి ప్రభుత్వానికి విరివిగా బంగారం అందేలాచూసేద్దాం.

అందుకు వ్యక్తిగతంగా పరోక్షముందో అవకాశవాదులూ, ఫాసిస్టుతత్వ ఏజంట్లూ, అభివృద్ధిరోధకులూ పంచమాంగదళం చేయుచున్న విధ్వంసకర పద్ధతులకులోనుగాక పన్నిన ఎత్తు గడలకు గురికాక, రాచబాటలో ప్రయాణముచేయడానికి ప్రభుత్వంతో చేతులు కలిపి ముందుకు వస్తారని ఆశిస్తున్నాను. మన జీవితాలను తీర్చిదిద్దుకుని. మనకు ప్రత్యామ్నాయంగా పనులు కల్పించమని ప్రయత్నిస్తున్నవి. ఇంతకాలం యీస్వర్ణవృత్తితో జీవితాలుగడుపుతున్నాం. మాటికి పదిమంది అయినా చల్లని నీడలో తలదాచుకొన్నామా? వృత్తిలో గిట్టుబాటులేదు. ఇంకవన్నెతగ్గితే చేయించుకొనేదెవరు? ఆవద్దాలుగుకేరక్టరు మవర్ణనున్నా ఎక్కడనుంచి వస్తుంది?

15 వ సంయుక్త వారం
ఈగిల్ ఫిల్మ్స్
ప్రొఫెసర్
(ఈస్టమన్ కలర్)

రాయల్- హైదరాబాద్
నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-30
—మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్

మావద్ద దొరకు గ్రంథములు
విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు
శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత
"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము
ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము
(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 179 పేజీలు) } రూ. 3 మాత్రమే
(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 139 పేజీలు) } రూ. 3 మాత్రమే
భవాని భట్టాచార్య విరచిత
(3) సోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00
కీ॥ శే॥ కురుగంటి సీతారామయ్యగారి ప్రచురణలు.
(1) కురుగంటి కథావళి రూ. 1-50
(2) షడ్దర్శనములు రూ. 1-00
(3) కురుగంటి వ్యాస లహరి రూ

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ కృషి

దుక్క ఇనుము ప్రాజెక్టు

ఆంధ్రప్రదేశ్‌లో పబ్లిక్ రంగంలో కాని, ప్రైవేటు రంగంలో కాని చిన్న తరహా దుక్కఇనుము ప్లాంటును నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వము కొంత కాలముగా యోచిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో రూ. 5 లక్షల ఖర్చుతో ఇనుము తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకై కావలసిన ఆంధ్రప్రదేశ్‌లో దొరికే నుడి ఇనుము నమూనాను పరిశీలనార్థమై జాతీయ మెటలార్జికల్ లేబొరేటరీకి సరఫరా చేయడం జరిగింది. దీనికి సంబంధించిన నివేదిక కూడా ప్రభుత్వానికి సమర్పించారు. యీ లోగా ఆంధ్రప్రదేశ్‌లో దుక్కఇనుము ప్లాంటును నెలకొల్పడానికై వచ్చిన దరఖాస్తులలో కొన్నింటిని ప్రభుత్వము పరిశీలన చేసింది.

దుక్కఇనుము ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని విషయాలపై పరిశీలనలు వాణిజ్య శాఖ డైరెక్టర్‌తో సంప్రదింపులు జరిపే అధికారాన్ని ప్రభుత్వం కార్పొరేషన్‌కు ఇచ్చింది.

లోహపు ఫర్నాస్ ప్రాసెస్ ద్వారా 1 లక్ష దుక్క ఇనుముఉత్పత్తి చేసే ప్రాజెక్టు నెలకొల్పడానికి 1961 వ సం. పరిశ్రమలు -(అభివృద్ధి రెగ్యులేషన్) చట్టం క్రింద కార్పొరేషన్ లైసెన్స్‌కై దరఖాస్తు చేసింది. కేంద్ర ప్రభుత్వ ఇనుము, ఇంధనాల మంత్రిత్వశాఖ ఏర్పరచిన నిపుణుల కమిటి 1962 మే 16వ తేదీన హైదరాబాదులో రెండవ సారిగా సమావేశము జరిపింది, ఆంధ్రప్రదేశ్‌లో లేబొరేటరీ సమర్పించిన నివేదికను ఈ సమావేశంలో పరిశీలించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో లభించే ముడి ఇనుముతో దుక్కఇనుము తయారు చేయడం సాంకేతికముగా సాధ్యమేనని అయితే ఖర్చుకు సంబంధించిన మరికొన్ని వివరాలు కావాలని ఈ కమిటి కోరింది.

సాంకేతిక కమిటి మూడవసారిగా ఢిల్లీలో సమావేశమయింది. లోహపు ఫర్నాస్ ప్రాసెస్ ద్వారా దుక్క ఇనుము తయారు చేయడం సాంకేతికముగా సాధ్యమేనని, దీనికి సంబంధించిన ఆర్థికవనరులకు ఖచ్చితంగా తెలిస్తే, పౌండరీగ్రేడ్ దుక్కఇనుము తయారికై ఆదనముగా యింకో ప్రాజెక్టు అభిలషణీయమేనని ఈకమిటి వ్యక్తంచేసింది. ముడిఇనుము, రవాణా ఖర్చు లక్ష్యమయ్యే ముడి ఇనుము, విద్యుచ్ఛక్తి, నీరు, భూమి వగైరాల వంటి ఇతర విషయాలను దృష్టిలో ఉంచుకొని కమిటి ప్రతిపాదించిన మూడుస్థలాలను రాష్ట్ర ప్రభుత్వము పరిశీలించాలని ఈ కమిటి సూచించింది. అంతేగాక మూడుప్రదేశాలలోని ఉత్పత్తికి సంబంధించిన ఆర్థిక అంశాలను తయారుచేసి తెల్పాలని కూడా ఈ కమిటి సూచించింది. సాంకేతిక కమిటి కోరిన వివరాలను తయారు చేయడం జరుగుతున్నది.

గవర్నర్‌చే అనంతగిరి శానిటోరియం సందర్శన

రక్షణనిధికి 5 వేలకు పైగా సమర్పణ

హైద్రాబాద్, ఫిబ్ర 26

విశాఖపట్నం సమితిలోని కొత్తగడి గ్రామంలో యీనెల 24 వ తేదీ సాయంత్రం జరిగిన ఒక బహిరంగ సభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. యం. శ్రీనగేశ్ ప్రసంగిస్తూ చైనా దురాక్రమణనుంచి మాతృదేశాన్ని రక్షించుకోవడానికి సమిష్టిగా పనిచేయాలని దేశంలో జరుగుతున్న యుద్ధ కృషికి దోహదం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణవాలంటీరు సభ్యులు తదితరులు సభకు హాజరైన వారిలో కలరు. సాయుధ దళాలలో చేరవలసిందని యువకుల నుద్బోధిస్తూ దీని వల్ల దేశరక్షణకు తోడ్పడటమేకాక క్రమశిక్షణ కలిగిన జీవితాలను గడుపుటకవకాశమేర్పడగలదన్న అభిప్రాయాన్ని గవర్నర్ వ్యక్తం చేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ రెండురోజులపాటు హైదరాబాదు జిల్లాలో పర్యటిస్తూ మొన్న అనంతగిరికి వచ్చారు. స్థానిక సూపరింటెండెంటు బంగళావద్ద ఆయనకు స్వాగతమిచ్చిన ప్రముఖులలో హైద్రాబాద్ కలెక్టర్ శ్రీ వి. కె. బావా, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్‌రెడ్డి ఎం. ఎల్. సి. పోలీసు సూపరింటెండెంటు శ్రీ రంగయ్య వాయుడు ప్రభృతులు కలరు.

ఉదయం అధికారులకు, అనధికారులకు గవర్నర్ యిరిటర్యూయిచ్చారు. మధ్యాహ్నం ఆయన అనంతగిరిలోని ప్రభుత్వ టి. బి. శానిటోరియమ్‌ను సందర్శించారు. తుయ ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ డి. ఉమాపతిరావు గవర్నర్‌ను ఆస్పత్రిలోని వివిధ వార్డులకు తీసుకువెళ్ళి అక్కడ జరుగుతున్న కృషిని వివరించారు. డా॥ ఉమాపతిరావు (ఆస్పత్రి సూపరింటెండెంటు) రక్షణ నిధికి విరాళముగా రూ. 2266 లు మొత్తం 5 వేలకు పైగా సమర్పించారు.

గవర్నర్ శ్రీ శ్రీనగేశ్‌కు అందజేస్తూ తనకు వచ్చే ఇంక్రిమెంటుతో పరిపోయే మొత్తమును అవాంతరపరిస్థితి తొలగేవరకు ప్రతినెలా రక్షణనిధికి విరాళముగా యివ్వ నిశ్చయించుకున్నట్లు చెప్పారు.

రాష్ట్రగవర్నర్ కొత్తగడి గ్రామంలోని గ్రామీణ కళాకారుల కేంద్రానికి, ప్రైమరీ స్కూలుకు వెళ్ళారు. స్కూలు విద్యార్థులు రక్షణ నిధికి విరాళముగా రూ. 40 లను ఆయనకు అందచేశారు. తూరగాయలు పరిరక్షించుటకై దళపతి శ్రీ విఠల్ రెడ్డి విరాళముగా యిచ్చిన 2 యెకరాలభూమిని గవర్నర్ తనిఖీ చేశారు. గవర్నర్ రాక సందర్భంలో విశాఖపట్నంలోని మేరీ వాట్ స్కూలు విద్యార్థులచే విషాద కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

బంగారం పై మక్కువ తగ్గాలి

బంగారం అంటే మన భారతీయులకున్నంత మక్కువ ప్రపంచములో మరెవరికీ లేదేమో! మరి భాగ్యదేవత 'లక్ష్మి' గా ఆరాధిస్తారాయె. బంగారాన్ని మన దేశంలో. పూజలూ. పునస్కారాలూ ఏవి వచ్చినా సువర్ణ పుష్పధానం ఇచ్చినట్టుగానే పరిగణిస్తూ ఉంటాము పురోహితుడికి, నిజంగా ఇచ్చేది ఏ నికెల్ లేదా రాగితో చేసిన నాణెమేఅయినా భాగ్యవంతులలో స్త్రీలకు నగలుఆభరణాలు మోపెడు ఉంటాయ్. మగవారుకూడా బరిగారు ఉంగరాన్ని పెట్టుకుంటూ ఉంటారు. మన దేశములో మగవారికి పైతృకమయిన భూములంట్ల ఎటువంటి ప్రేమాభిమానాలు ఉంటాయో స్త్రీలకి సువర్ణానికికూడా ఒక విధమయిన ప్రత్యేక అనుబంధం ఉన్నదని చెప్పుకోవచ్చు. ఈ దేశంలో చాలా చోట్ల వివాహాలాగానే ఆడపిల్లలు అత్తవారింటికు వెళ్ళిపోతారు. అబ్బాయిలు ఉన్నచోటనే ఉంటారు. అందుచేత మగవారికి భూముల పట్లా ఆడవారికి బంగారము, బంగారు నగలపట్ల మక్కువ ఏర్పడటం సహజమే మరి.

కాని గతకొన్నేళ్ళు సంవత్సరాలుగా మన దేశ సంప్రదాయాలు మారుతూ ఉన్నాయి. 1947 ఆగస్టుకు దరిమిలా మన విషయంగానూ. సాంఘికంగానూ మన జీవన విధానాలను ఆధునిక పరిస్థితులకనుగుణంగా మార్చేందుకై ప్రభుత్వం ఎన్నెన్నో నాణాలుకూడా చేసింది. క్రిందటి ఏడాదే వరకట్న నిషేధ శాసనం చేసింది. మన పార్లమెంటు ప్రభుత్వము ఇటీవల జారీ చేసిన బంగారము కంట్రోలు ఉత్తరువు ఈ వరకట్న నిషేధ శాసనానికి తోడుగా తెచ్చిందని అనుకోవచ్చు. వధువు వంటి మీద ఈ యీ రకాల నగలు ఇన్నిన్ని ఉండాలి అని నిష్కర్ష చేయడం ద్వారా ఎవరైనా కట్నం ఇచ్చిపుచ్చుకోవడమనే ప్రసక్తి రాకుండా తప్పించుకోవాలని చూడవచ్చు. కాని ఈ కంట్రోలుఉత్తరువు ప్రకారం 14 కారెట్లకు మించిన నాణ్యమయిన బంగారంతో నగలు చేయడానికి వీలుండదు. చాలారకాల నగలు చేసేందుకు 14 కారెట్ల బంగారము పనికి రాదని చెపుతారు. కనక ఈ ఉత్తరువు ఫలితముగా కట్నానికి బదులు బరిగారు నగలు తీసుకోవాలని ప్రయత్నించడానికి కూడా అవకాశం ఉండదన్న మాట. నగలకు పనికిరాని 14 కారెట్ల బంగారానికి గిరాకీ అట్టే ఉండదు. పైగా అలాంటి సరుకు ఎంత ఉన్నదీ ప్రభుత్వానికి తెలియజరపవలసి ఉంటుంది కూడా. మనదేశంలో స్త్రీలకిమనస్సర్దానికి సంబంధం ఉన్నట్టే మగవారికీ, భూములకీ అనుబంధం ఉన్నదని ఇదివరకే అనుకున్నాము. పైతృకమయినభూములలో కొంతవాటా హిందూ కుటుంబాలలో ఆడవారికికూడా చెందాలి అంటూ శాసనం రావడంతో దేశంలో మగవారికి భూములకి మధ్యగల అనుబంధానికి ఆటంకం కలిగినట్లయింది. ఈవరకల్లా ఆడపిల్లలకి భూముల బదులు బంగారం ఇస్తాముఅని అంటూఉండటం అనవాయితీ కావచ్చు. కాని ఇక ఇప్పుడు అలాఅనేందుకు వీలులేదు.

మామూలుగా మన దేశంలో వారుకట్నమిమటంటే డబ్బు ఏదయినా దగ్గర చేరినట్లయితే దానినిముఖ్యంగా భూములుకొనడానికో బంగారం కొనడానికో పెట్టుబడిగా పెడుతూ ఉంటాము. గడిచిన పదిహేనుపళ్ళుగా రకరకాల భూ సంస్కరణలు వచ్చి ప్రజలకి కనీసం మోతుబరి అనాములకి భూములమీద డబ్బు పెట్టుబడి పెట్టాలన్న మోజు ఎలా తగ్గించివేసినా యీ ఇప్పుడీ బంగారం కంట్రోలు ఉత్తరువు మూలంగా నిలవ సొమ్మును సగబుగా మార్చుకుంటామన్న అభిలాష సంప్రదాయమూ కూడా దెబ్బతిని పోతుంది. భూములమీద పెట్టుబడి పెట్టడం గిట్టుబాటయ్యేది కాదని తోచినవారు చాలామంది బస్సులు, లారీలు నడపడంలో నయితేనేం, బియ్యంమిల్లులూ పిండిమరలూ పెట్టడానికయితేనేం పట్టణాలలో ఇళ్ళు కట్టడానికయితేనేం తమ సొమ్మును పెట్టుబడి పెట్టడానికి పూనుకోవడం ప్రారంభించారు.

సంప్రదాయాను గుణంగా వస్తున్న సమాజం ఆధునిక మనవడానికి మన వైఖరిలో అలవాట్లలో మార్పులు రావడం అనవసరం భారతీయులకి బంగారం అంటే ఆకర్షణ మక్కువ తరతరాలనుంచీ వస్తున్నది. కనక బంగారము కంట్రోలు ఉత్తరువులోని నియమనిబంధనలను ఉల్లంఘించడానికి విస్తృతంగా ప్రయత్నాలు జరుగుతాయనడం అసంభవం ఏదీ కాదు. బంగారాన్ని దేశం వెలుపలికి చాటుగా చేరవేసే ప్రయత్నాలు జరగవచ్చు. దేశంలోనే దాచిపెట్టేయ వచ్చు. లేదా 22 కారెట్లబంగారంఉపయోగించడం అవసమయినానగలు చాటుగా తయారు కావచ్చు. అంటే ప్రభుత్వ యంత్రాంగం వారు ప్రమత్తతో అన్నీ చేతలా కనిపెట్టి ఉంటూ ఉండవలసి వస్తుందన్న మాట. ఈ ఉత్తరువుకంటె బంగారానికి నిష్కర్షగా ఉండే మరికొన్ని ఉత్తరువులను జారీ చేయడంఅనవసరంకావచ్చు. ఇప్పటిఉత్తరువువల్లఒకవేళ మాత్రంజరిగింది. బంగారంబంగారుపనగలరూపేణాసొమ్ము నిలవచేసుకోవాలనేవిరకాలవంప్రదాయానికి ఒక్కసారి ఎదురుదెబ్బ తగిలినట్లయింది, ప్రజలఅలవాట్లలో కూలంకషమయిన మార్పు తెచ్చేముందు ఈ విధమైనచర్యఅనవసరమే కావచ్చు. అలవాట్లు మార్చుకోవడం అవసరమన్న విషయాన్ని ప్రజలకు ఎరుకపరిచేందుకు బాగా పెద్దఎత్తున ప్రభుత్వం ప్రచార కార్యక్రమం చేపట్టాలి. కేవలము శాసనాలు చేసినంతమాత్రాన చాలదు. ఏదయినా ఒకవిషయం గురించి శాసనము చేసేముందూ అనంతరం కూడా ఆ విషయమై ప్రజలకు నచ్చిచెప్పటం అవసరం. దీనివల్లమాత్రం జరిగే పని ఏముందిలేదని పెదవివిరిచేవారికి చెప్పేజవాబుఒక్కటే, మన దేశంలోని పల్లెప్రాంతాలలో ఎన్నోచోట్ల ముప్పైఏళ్లకైన సంవత్సరాలక్రితం కరెన్సీనోట్లు అంటే జనానికి నమ్మకము ఉండేదికాదు, వెండి రూపాయలే కావాలంటూండేవారు. అలాంటిది ఈనాడు మరిదేశములో కరెన్సీనోట్లే వాడకములో స్థిరపడిపోయినయి. కనక ఇదే విధముగా ఉత్తరోత్తరా మన గ్రామవాసులు బంగారానికి స్వస్తి చెపుతారు. మరిపట్టణాలలో నివసించే మధ్య తరగతి ప్రజలు ఇందుకుదారిచూపుతారా అని.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల స్థిరీకరణ

మార్కెటింగ్ ప్రాధాన్యతపై కేంద్ర ఆహారమంత్రి పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26.

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి సక్రమ మార్కెటింగ్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల సంపాదనం చేసి ధరల నిలకడగా ఉంచడం అవసరమని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ పేర్కొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిలకడగా ఉండటంవల్ల రైతులకు ప్రోత్సాహం లభించగలదన్నారు వీరు.

వ్యవసాయ ధరల విధానాల అమలులో మార్కెటింగ్ పాత్రపై సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ వీరు పైవిధంగా సూచించారు. ఆసియా దేశాలలో ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ప్రధానముగా ఈ దేశాలలో వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలని సూచించారు. భారతదేశంలోనే ఎనుమతుల్లో మూడింట రెండువంతులు వ్యవసాయ ఉత్పత్తులనిమార్కెటింగ్ ఖర్చులగూర్చి క్రమబద్ధమైన పరిశోధన అవసరమని తెలిపారు.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్

స్కీము సభ్యులకు నాల్గుశాతం వడ్డీ

బొంబాయి, ఫిబ్రవరి 26

1962-64లో చేసిన డిపాజిట్లకు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ స్కీము సభ్యులకు నాల్గుశాతం వడ్డీ ఇవ్వాలని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీల కేంద్ర బోర్డు నిర్ణయించింది ఈబోర్డు గత ఆరు సంవత్సరాలుగా మూడు ముప్పావుశాతం వడ్డీ ఇచ్చింది.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టంక్రిందికి వచ్చే 70 పరిశ్రమలలో 22వేలసంస్థలుఈ స్కీమునుఅమలుపరుస్తున్నాయి. వీనిలో 88 లక్షలమంది ప్రావిడెంట్ ఫండ్ కట్టేవాళ్లున్నారు. ఏటా ప్రావిడెంట్ ఫండ్ విరాళాలు రు. 70 కోట్లు వసూలవుతున్నాయి. ఈ ఫండ్ జాతీయరక్షణ సర్టిఫికెట్లు కేంద్రప్రభుత్వ సెక్యూరిటీలలో అమ కట్టబడుతున్నది.

ప్రేగ్‌లో శ్రీ ఆర్. కె. నెహ్రూ

ప్రేగ్, ఫిబ్రవరి 26

భారత విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ మూడురోజుల అధికార పర్యటనకై నిన్న ఇక్కడికి వచ్చారు. వీరికి ప్రేగ్ విమానాశ్రయంలో చెక్ ఉప విదేశాంగ మంత్రి స్వాగతము చెప్పారు.

గ్రామీణ వాలంటీరుదళాలు, కార్మిక బ్యాంకుల స్కీం

జయప్రదంచేయండని వికారాబాదులో రాష్ట్ర గవర్నర్ ఉద్బోధ

హైద్రాబాద్, ఫిబ్ర 26

హైదరాబాదు జిల్లాలోని వికారాబాదు పంచాయతీ సమితిని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేశ్ నిన్న సందర్శించారు. సమితి కార్యాలయం వద్ద ప్రజాశీలకులు పంచాయత్‌రాజ్ శాఖల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్‌రెడ్డి ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు.

సమితి కార్యాలయంతో జరిగిన సమావేశంలో గవర్నర్ శ్రీనగేశ్ సమితి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ వివిధ రంగాలలో ప్రగతిని సాధించుటకై వికారాబాదుపంచాయతీ సమితి చేస్తున్న కృషిపట్ల సంతృప్తి వెల్లడించారు. రక్షణ కృషికి అన్నివిధాలదోహదం చేయవలసిందన్నారు. గ్రామీణ వాలంటీర్ దళాల స్కీం, కార్మిక బ్యాంకుల స్కీం జయప్రదమయ్యేందుకు శ్రద్ధాసక్తులతో కృషిచేయవలసిందని సభ్యులకు విజ్ఞప్తి చేశారాయన. వికారాబాదు సమితి అధ్యక్షులు శ్రీ వీరమల్లప్ప వందన సమర్పణ చేశారు. సమావేశ ప్రారంభంలో హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. భోజ్‌రెడ్డి గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. యం. శ్రీనగేశ్ స్థానిక ప్రభర్డ్ మెమోరియల్ ఆస్పత్రిని, విజ్ఞాన మందిర్‌ను, ప్రాంతీయ కళాకారుల కేంద్రాన్ని పురాతన కేంద్రాన్ని సందర్శించారు- హైద్రాబాదు కలెక్టర్ శ్రీ వి- కె. బావా, పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి- వి- రంగయ్య వాయుడు ప్రభృతులు గవర్నర్ వెంటవున్నారు. గవర్నర్ శ్రీనగేశ్ నిన్న మధ్యాహ్నం చేవెళ్ళ సమితిని సందర్శించి రక్షణనిధికి స్వంతంగా విరాళమిచ్చినందుకు సమితి సభ్యులను అభినందించారు- చేవెళ్ల సమితి అధ్యక్షులు శ్రీ కొండా గోపాలరెడ్డి సమితి బ్లాక్‌లో నిర్వహించిన కార్యకలాపాలను వివరించి, సమితి తరపున రక్షణ నిధికి విరాళంగా రూ॥ వేలు, వగ్గును ఆయనకు సమర్పించారు-

యెమెన్‌లో తిరుగుబాటు సాన్నిహిత్యం

ఎడెన్, ఫిబ్రవరి 26

ఒక్కఅరబ్ రిపబ్లిక్‌తో తమదేశం సాన్నిహిత్యాన్ని ఇంకా పెంచుకుంటుందని యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షులు బ్రిగేడియర్ అబ్దుల్ సలాల్ తెలిపారు.

సనా రేడియోనుండి ప్రసంగిస్తూ ఐక్యఅరబ్ రిపబ్లిక్ వాయకులు మరియు సైన్యాధ్యక్షుల్ స్వాతంత్ర్యాన్ని గౌరవప్రతిష్ఠలను కాపాడుతున్నారని అన్నారువీరు.

శ్రీ యాదగిరి దేవస్థానం వార్షిక సాహిత్య సంగీత సభలు

యాదగిరి, ఫిబ్ర 26

యాదగిరి దేవస్థానం ఆధ్వర్యాన ప్రతియేటా జరుగుతున్నట్లే ఈ యేడు సాహిత్య సంగీత సభలు ఈనెల 28 నుండి మార్చి 6 వరకు జరుగుతాయి. కార్యక్రమ వివరాలు ఇవి:

ఫిబ్ర 28వ తేదీ నాడు శ్రీయుతులు లంకా సీతారామశాస్త్రి (రామాయణ విశేషములు), కృష్ణాచార్య వర్ శేడ్ కర్ (వేదాంతం) మరుగంటిరంగాచార్యులు(దర్శనాలు) వంగీపురం రామానుజాచార్యులు (మీమాంస) శ్రీకోకంరంగాచార్యులు (విభీషణ శరణాగతి) ఉపన్యసిస్తారు. మార్చి 1వ తేదీ నాటి సభల్లో శ్రీయుతులు కుందవల్లి నరసింహశాస్త్రి (కృష్ణావతారతత్వం) నల్లూరు నరసింహాచార్యులు (ద్వైత వేదాంతము) వేదాల తిరువెంగళాచార్యులు (విశిష్టాద్వైతము) బి.ఎస్. విశ్వనాథశాస్త్రి (అద్వైతతత్వము) కో. కరి. రంగాచార్యులు (ద్రవిడ వేదశాస్త్రము), దివాకర్ల వేంకటావధాని ఉపన్యాసాలిస్తారు-

మార్చి 2వ కవిసమ్మేళనము జరుగుతుంది. అందులో శ్రీమాన్ వానమామలై వరదాచార్యులు, జాకరధి చలమచర్ల రంగాచార్యులు. కాళోజి నారాయణరావు, ఆంధ్యాల పాపయ్యశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు పాల్గొంటారు.

మార్చి 8 మొదలు 6వ తేదీ వరకు సంగీత, భరతనాట్య, హరికథా కాలక్షేపములును ప్రసిద్ధ విద్వాంసులచే జరుపబడుతాయి.

లక్ష్మీబ్యాంకు కేసు విచారణ

అకోల, ఫిబ్రవరి 23

లక్ష్మీ బ్యాంకు మోసపు కేసు విచారణ మార్చి 28 వ తేదీకి వాయిదా వేయబడినది. ఈకేసు ప్రత్యేక జడిషియల్ మెజిస్ట్రేటు కోర్టులో కలదు.

కాంగ్రెసులో స్వతంత్ర ఎం. పి. చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రి 26

కేరళనుండి ఎన్నికైన స్వతంత్ర ఎం.పి. శ్రీ పి. ఎస్. వటరాజపిళ్ళైను కాంగ్రెసు పార్టీలో చేర్చుకుంటూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నిర్ణయించింది.

కేప్ కానవరల్ నుండి శుక్రగ్రహంవైపు ప్రయోగింపబడిన మారినర్-2ఉపగ్రహాన్ని ప్రయోగాత్పూర్వం పరిశీలిస్తున్నదృశ్యం. ఆగస్టు27న ప్రయోగింపబడిన యీఉపగ్రహం డిసెంబరు 14వ శుక్రగ్రహ సమీపంగా ప్రయాణం చేసింది.



ఈచిత్రంలోనిది డెక్సాగ్యాస్ డబుల్ బర్నర్ మేకర్. ప్రమాదరహితమైన స్టవ్ నిర్మాణ పద్ధతిపైయిది తయారు చేయబడి ఉత్తమ పారిశ్రామిక డిజైన్‌గా బ్రిటిష్ కౌన్సిల్ చే ఎన్నుకోబడింది.

1-3-63 శుక్రవారం ఉ॥ 11-30 గం॥

ప్రారంభం

పాటలేని మేటి సాంఘిక చిత్రము

నవీన చిత్రా వారి:

సవతి కొడుకు (తెలుగు)

దర్శకత్వం: వై. రంగారావు. సంగీతం: టి. వి. రాజు & సి హెచ్. సత్యం.

డా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, గుమ్మడి, వి. ఎస్. ఆర్. తదలవాడ, వంగర, బాలకృష్ణ, బ్రహ్మం, జానకి, గిరిజ, శాంతి, హేమలత, శీల.

దిల్ షాద్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

రెండు థియేటర్లలో శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు: ఉ॥ 11-30 మా॥ 2-30, 6-00, 9-30,

మరియు మార్కండేయ- వరంగల్

—ఎన్. ఎస్. ఎ. వి. విడుదల.

అధ్వాన్సు బుకింగ్

ఉన్నత 2 తరగతులకు

ప్యారేస్-హైదరాబాద్

(ఉ॥ 10 నుండి 1 గం॥ మరియు అటుల వేళలలో)

అజంతా-సికింద్రాబాద్

(ఆటల సమయములలో)

మార్చి 1, 2, 3 తేదీల్లో ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30 గం॥

గృహస్థి (హిందీ)

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథా చిత్రము

a జెమినీ పిక్చర్

సంగీతం సి. వి. పాటలు షకీల్ సంభాషణలు పండిత్ ముఖ్ రాంశర్మ దర్శకత్వం కిషోర్ సాహూ

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువ కాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు.

Edited printed and published by N. Nirmala Reddy M. A for the Golkonda Publication Ltd at Golkonda Printing Press Hyderabad (A. P.)